Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 25 Issue No :25 | శనివారం Saturday | డిసెంబర్ 27, 2025 27 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# సున్నాను ఆవిష్కరించాం..

## భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి

- భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం
- వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది
- సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం
- తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

⏭ వివరాలు లోపల పేజీలో

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం సభను ప్రారంభించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది.ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం.2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశం.

# పోస్టర్లపై జంతు రక్తం చల్లడం..

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు.



## ఇది భయబ్రాంతులకు గురిచేసే సంస్కృతి కాదా?

- రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే
- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు అభినందనలు
- అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవా లని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరిం చాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుం ఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

2 పేజీలో..



2 లో

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని

# లీడ్ చేయాలి

- బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి
- నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ

## సూపర్ మ్యాన్ గురించి కాదు

# హనుమాన్ గురించి చెప్పండి

## అవతార్ సినిమా గురించి కాదు

- భగవంతుని అవతారాల గురించి వివరించండి
- భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో అందర్నీ ఆకట్టుకునేలా సీఎం చంద్రబాబు ప్రసంగం
- చరిత్ర, పురాణ పురుషుల గొప్పదం అర్థమయ్యేలా ముఖ్యమంత్రి ప్రసంగం
- సీఎం ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రాంగణం

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. పురాణాలు.. పురాణ పురుషుల గొప్పదనం గురించి సీఎం చక్కగా వివరించారు. భారత దేశం గొప్పదనాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పిన చంద్రబాబు ప్రసంగానికి సభికుల నుంచి చక్కటి స్పందన వచ్చింది.

2 పేజీలో..



# సెలవచ్చింది స్లాబ్ పడింది...!





- ఎనిమిది అడుగులు ఎంతో అద్భుత బిల్డింగ్
- ఏమిటయ్యా ఇదంటే ఎన్నో వంకలు
- కృష్ణుని మాయలో కొత్త వింతలు...
- సిటీ ప్లానర్ మాటలన్ని చిత్తు కాగితాలకే పరిమితమయ్యాయా...!
- అక్రమ నిర్మాణాలు అడ్డుకుంటామన్నది అంతా ఆమ్యామ్యానేనా...?
- కాసులిస్తే ఏ కట్టడమైన సక్రమం అవుతుందా...
- ఏసీబీ భయంతో డీసీపీ బోస్ ఏది చూడరా...
- అక్రమ నిర్మాణాలు అధికమయ్యాయని
- అధికారులపై చర్యలు తీసుకున్నారు...
- ప్రసాదాల ప్రదీప్ దే ఇంకా పెత్తనం నడుస్తుందా...!
- పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఇంత పక్కాగా అక్రమాలకు ప్లాన్ లిస్తారా..
- సామాన్యుడికే అన్ని చట్టాలు
- బ్యాంక్ మేనేజర్లు, ఏసీబీ వారికి మున్సిపల్ చట్టాలు వేరే ఉంటాయా...
- పట్టణ ప్రణాళిక శాఖ ఇలానేనా ఉండేది..
- సందు గొందుకు ఓ స్లాబ్... స్లాబ్ స్లాబ్ కు ఓ సొల్లు పురాణమా...?
- ఇది అక్రమ కట్టడమా... సక్రమ కట్టడమా..

రేపటి సంచికలో పూర్తి వివరాలు..

# ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి
- ప్రమాదంపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఆరా




ప్రజాభూమి ప్రతినిధి, నంద్యాల : ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2 పేజీలో

## సంపాదకీయం

# ఆరావళికి విజయోస్తు !



ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్ధంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం. ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమీ అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిని గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.

# పోస్టర్లపై జంతు రక్తం చల్లడం...

**మొదటి పేజీ తరువాయి**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



# సున్నాను ఆవిష్కరించాం..






**మొదటి పేజీ తరువాయి**

1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్సిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు."అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్**

"మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అదుతేంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది... కానీ విదేశీ పాలన, స్వాతంత్ర్యం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి... ఐటీ రెవల్యూషన్ అందిపుచుకున్నాం.

వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి జంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు... నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే ఆస్తిగా మారారు. కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపదే మన దేశాన్ని అగ్ర భాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్-1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగా-కావేరీ నదుల అనుసంధానం అనేది జరగాలి... అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు... ఇప్పుడు ప్రధాని నరేంద్ర అదుతేంగా అభివృద్ధి చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి... కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబట్టేంది మన విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికత వంటి అంశాలను పెంపొందించేందుకు మోహన్ భగవత్ గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. భారతదేశంలో అదుతేమైన కుటుంబ వ్యవస్థ ఉంది. అందరికీ భద్రత కల్పించేలా మన కుటుంబ వ్యవస్థ ఉంటుంది. మన పురాణాల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు**

"ఏపీలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం. టెలికాం సంస్కరణలతో కనెక్టివిటీ పెరిగింది. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోంది. అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి. ప్రాంతాల వారీగా ఏయే రంగాల్లో అభివృద్ధి చేయవచ్చో ప్రణాళికలు వేసుకుని రూపొందించాం."అని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జిఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.





## సూపర్ మ్యాన్ గురించి కాదు

# హనుమాన్ గురించి చెప్పండి

**మొదటి పేజీ తరువాయి**

భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా... మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింతగా పరిఢవిల్లింప చేసేలా కృషి చేస్తున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ 7వ సదస్సు తిరుపతిలో ప్రారంభమైంది. ఇలాంటి సదస్సులో సీఎం చంద్రబాబు చేసిన ప్రసంగం అందరిలోనూ ఆలోచనను రేకెత్తించింది.

**మన సంస్కృతిని చాటి చెప్పేవి పురాణాలే**

భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ వంటివి కాకుండా... మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి. హాలీవుడ్ సూపర్ హీరోల కంటే మన పురాణ పురుషులు గొప్ప వారు.. వారి చరిత్రను వివరించాలి. సూపర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడు... ఆ విషయాన్ని యువతకు, చిన్నారులకు చెప్పాలి. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మన అర్జునుడు గొప్ప యోధుడు. మన కృష్ణ?ని మహిమలు, శివుడి మహత్యం గురించి యువతకు బోధించాలి. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవ్వరూ లేరు... రామరాజ్యం గురించి వివరించాలి. అవతార్ సినిమాకంటే మన భారత, రామాయణాలు గొప్పవి.. భగవంతుని అవతారాల గురించి పిల్లలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. బకాసురుడు, కంసమామ లాంటి రాక్షసుల గురించి కూడా చెప్పాలి. ఎవరు మంచి వాళ్లో... ఎవరు చెడ్డవాళ్లో చెప్పగలిగితే మంచికి, చెడుకి వ్యత్యాసాలు పిల్లలకు తెలుస్తాయి. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణ గాధలతో కూడిన సినిమాలు చేశారు. విలువలను చెబుతూ సినిమాల ద్వారా చైతన్యం తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్. పురాణాలకు, మన సంస్కృతికి అంతటి గొప్పదనం ఉంది. వీటిని పిల్లలకు వివరించి చెప్పినప్పుడే యువత, చిన్నారుల్లో మనో వికాసం కలుగుతుంది. మన దేశ ఔన్నత్యం గురించి తెలుస్తుంది. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"అని సీఎం చెప్పారు.

# పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

## నిందితుడు రవికుమార్ ఆస్తులపై హైకోర్టుకు ఎసిబి నివేదిక

**అమరావతి,** తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

## ఆళ్లగడ్డ సమీపంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3
శుక్రవారం, డిసెంబరు 27, 2025


-రాజధానికి ఒక్కటే రైలు..
-రెండు రైళ్లలో...
ఒకటి రద్దు..
మరొకటి పొడిగింపు

-స్టేషన్ రైలు ఎక్కాలంటే పట్టాలు దాటల్సిందే
-నత్తనడకన అభివృద్ధి పనులు
-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



హిందూపురం రైల్వే స్టేషన్

# రైల్వే కష్టాలు తీరేదెన్నడో...!!

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం. ఇక్కడి నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లాలంటే ఒక్కటే రైలు ఉంది. దీంతో పాటు బెంగళూరు నుంచి పుట్టపర్తికి ఒకటి, ధర్మవరం వరకు మరొకటి రెండు రైళ్లు తిరుగుతుండేవి. వీటిలో ఒక రైలును రద్దు చేశారు. మరొక రైలును అనంతపురం వరకు పొడిగించారు . దీంతో రెండు రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులు ఒక రైలులో వెళ్లాల్సి వస్తోంది. ఒక స్టేషన్ లో అయితే ఒకటో నెంబరు ఫ్లాట్ ఫారంపై రైళ్లు ఆగవు దీంతో రైలు ఎక్కాలంటే పట్టాలు దాటాల్సిన వస్తోంది. ఇలా చెప్పుకుంటు పోతే స్టేషన్ తో పాటు రైళ్ల సమస్యలు విపరీతంగా ఉన్నాయి. వీటిని పరిశీలన చేసి మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు ఆసక్తి కనబరచడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం తర్వాత అన్ని విధాలా అభివృద్ధి చెందిన పట్టణం హిందూపురం. ఇక్కడ రెండు లక్షలకు పైగా జనాభా ఉంటున్నారు. మడకశిర, పెనుకొండ నియోజక వర్గాలకు కేంద్ర బిందువు హిందూపురం పట్టణం. బ్రిటీష్ పరిపాలన కాలంలో నిర్మించిన రైల్వే స్టేషన్ రాక పోకలకు ముఖ్యమైన వనరు. ఇంతటి ప్రధానమైన రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయడంలో పాలకులు వెనుకబడ్డారు. ఎంతటి వెనుకబాటు తనమంటే ఇక్కడి నుంచి రాజధాని ప్రాంతమైన విజయవాడ, విశాఖపట్నంకు ఒకే రైలు నడుస్తోంది. అది కూడా బెంగళూరు నుంచి భువనేశ్వర్ కు నడిచే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ అనాదిగా రైలు నడుస్తోంది. నాటికి నేటికి ప్రయాణికులు 100 శాతంకు పైగా పెరిగినప్పటికి ఒక్కటే రైలు నడువుతున్నారు. ప్రయాణికులు రద్దీ పెరగడంతో విజయవాడ మీదుగా బెంగళూరు నుంచి మచిలీపట్నం వరకు కొండవీడు ఎక్స్ప్రెస్ రైలు వారంలో మంగళవారం, గురువారం, శనివారం మూడు రోజులు



టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికుల రద్దీ దృశ్యం

మాత్రమే నడుస్తోంది. దీనిని ప్రతి రోజు నడిచే విధంగా చర్యలు తీసుకుంటే కాస్తా రద్దీ తగ్గే అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికి దీని గురించి ఎవరు ఆసక్తి కనబరచడం లేదు. హిందూపురం పార్లమెంట్ కేంద్రమైనా ఇక్కడి నుంచి గెలుస్తున్న పార్లమెంట్ సభ్యులు కనీస సౌకర్యాలకు నోచుకుని హిందూపురం రైల్వే స్టేషన్ లో నెలకున్న సమస్యలపై నోరు మెదపడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. సమస్యలను వివరించిన రైల్వే ఉన్నతాధికారులతో చర్చిస్తే చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. అయినప్పటికి ఆ సమస్యలను పరిష్కరించడం లేదు.విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం మహానగరాల్లో ఉన్న విద్యా సంస్థల్లో హిందూపురం, మడకశిరా, పెనుకొండ ప్రాంతాల నుండి దాదాపు 15వేల మంది విద్యార్థుల వరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 నుంచి 50వేల మంది వరకు ఉన్నత చదువుల కోసం వెళ్లారు. ఈ ప్రాంత నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. దీంతో పాటు రాష్ట్ర రాజధాని కావడంతో ప్రయాణికుల సంఖ్య ఇంక ఎక్కువగానే ఉంటుంది. ఉన్నా ఒక్క ప్రశాంతి ఎక్స్ ప్రెస్ తో పాటు వారంలో మూడు రోజుల పాటు నడిచే కొండవీడు ఎక్స్ ప్రెస్ రైలును ప్రతి రోజు తిరిగే విధంగా చర్యల తీసుకుని, దీంతో పాటు అదనంగా మరొక రైలు నడిచే విధంగా చర్యలు తీసుకున్నా రద్దీ తక్కువ కాదు. హిందూపురం వ్యాపార కేంద్రంతో పాటు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. దీంతో పాటు ఈ ప్రాంత విద్యార్థులు విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు తదితర ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో ప్రతి రోజు హిందూపురం రైల్వే స్టేషన్ కు రూ.2 నుంచి 2.50లక్షల వరకు ఆదాయం ఉంది. నెలకు సుమారు రూ.70 లక్షల వరకు పురం రైల్వే స్టేష న్ నుంచి ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది. అయితే అందుకు అనుగుణంగా రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన రైల్వే అధికారులు కల్పించడం లేదు. రెండు కౌంటర్ లు ఉన్నప్పటికి ప్రయాణికులకు పూర్తి స్థాయిలో టికెట్టు అందక ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ, విశాఖపట్నంకు వెళ్లే ప్రశాంతి రైలుకు అయితే తత్కాల్ టికెట్లు క్షణాల్లో పూర్తి అవుతున్నాయి. విజయవాడ, విశాఖపట్నంకు ప్రత్యేక కోటను ఎంపిలు సాధిస్తే కాస్తా సమస్య తగ్గే అవకాశం ఉంది.అధికారుల నిర్లక్ష్యం... ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు...ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు ఏ రైల్వే స్టేషన్ లో లేని విధంగా హిందూపురం రైల్వే స్టేషన్ లో వింత పరిస్థితి ఉంది. రైల్వే స్టేషన్ లో రైళ్ల రాకపోకలు ఎక్కడ చూసిన మొదటి ఫ్లాట్ ఫారంపై ఉంటుంది. అయితే హిందూపురం రైల్వే స్టేషన్ లో మాత్రం 2వ, 3వ ఫ్లాట్ ఫారం రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. దీనికి ప్రధాన కారణం రైల్వే ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం నిలువెత్తున కనిపిస్తోంది. ప్రయాణికులు తమ ప్రయాణానికి సంబంధించి టికెట్ తీసుకొని రైలు ఎక్కడానికి వెళ్లాలంటే తప్పనిసరిగా ఓవర్ బ్రిడ్జ్ ఎక్కి వెళ్లాలి, లేదా పట్టాలు దాటల్సిన పరిస్థితి ఉంది. వృద్ధులు, అంగ వైకల్యం ఉన్నవారి బాధలు వర్ణణాతీతం. వీరికి అవసరమైన లిఫ్ట్, ర్యాంప్ బ్రిడ్జి లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు ప్రతి రైల్వే స్టేషన్లో కోచ్ ఇండికేషన్ బోర్డ్ ఏర్పాటు చేసి ఉంటారు. అయితే ఇక్కడ వాటిని కూడా ఏర్పాటు చేయలేదు. ఏ కోచ్ ఎక్కడ వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది బ్రిడ్జి ఎక్కి దిగడానికి అలస్యం అవుతుందని ఫ్లాట్ ఫామ్ దాటుకుని వస్తున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా నిండు ప్రాణాలు గాలిలో కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నత్తనడకన అభివృద్ధి పనులుహిందూపురం రైల్వే స్టేషన్ అమృత్ పథకంలో ఎంపిక అయింది. దాదాపు రూ.15కోట్లతో గత రెండు సంవత్సరాల క్రితం పనులను ప్రారంభించారు. అయితే నేటికి ఆ పనులు పూర్తి కావడం లేదు. ఇప్పటికి రెండ సార్లు రైల్వే శాఖ జీఎం స్టేషన్ పరిశీలనకు వచ్చారు. చెప్పేది ఒక్కటే త్వరలో హిందూ పురం స్టేషన్ అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం అంటున్నారు. రైల్వే ఉన్నాతాధికారుల మాటలు కోటలు దాటుతున్నా అభివృద్ధి మాత్రం జగరడం లేదు.మంత్రిగారైనా స్పంది స్తారా...? కాచిగూడ- యశ్వంతపూర్ ల మధ్య ప్రయాణించే వందే భారత్ రైలు ప్రయాణికులకు సౌకర్యార్థం హిందూపురం రైల్వేస్టేషన్ నిలపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపి పార్థ సారథితో

ప్లాట్ ఫారాలు తెలియక రైలు ఎక్కుతున్న ప్రయాణికులు



కలిసి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న వందే భారత్ ట్రైన్ హిందూపురం రైల్వే స్టేషన్ లో ప్రారంభించడానికి వస్తున్నారు. స్థానిక ఎంపి పై సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## జవహర్ నవోదయ విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజా భూమి, లేపాక్షి :

జవహర్ నవోదయ విద్యాలయంలో 27, 28 తేదీల్లో రెండు రోజులపాటు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వేమనారాయణ, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి రాజారెడ్డి, కోశాధికారి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. రెండు రోజుల కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు, ప్రస్తుత విద్యార్థులు ఒక వేదికపై కలవడం జరుగుతుంది. పూర్వ విద్యార్థులు విద్యాలయ అనుభవాలతో పాటు జీవితానుభవాలను కూడా విద్యార్థులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వ హిం చే సాంస్కృతిక కార్యక్రమాలు, గురువుల సత్కారం, ప్రతిభావంతులైన విద్యార్థులకు గౌరవ సత్కారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శకానికి పూర్వ విద్యార్థుల కలయిక దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి విధిగా పూర్వ విద్యార్థులు హాజరుకావాలని కమిటీ సభ్యులు తెలిపారు.



## హిందూపురం ప్రాంత వాసులకు ఫలించిన కోరిక: ఎంపీ అంబిక



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

హిందూపురం రైల్వే స్టేషన్ నందు వందేభారత్ రైలు స్టాపింగ్ కు అనుమతించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, కేంద్ర రైల్వే సహాయక శాఖ మంత్రి సోమ న్నకి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ 27వ తేదీన కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ సోమన్న చే ప్రారంబించబడినది. హిందూపూర్ ప్రజలు ఎంపీ అంబికా కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శనగ పంటకు వేరు తెగుళ్లు సోకడంతో బాధపడుతున్న రైతులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంలోని తదితర గ్రామాలలో రైతులు వేసిన పప్పు శనగ పంటకు వేరు తెగుళ్లు సోకడంతోపంట నాశనం అయిపోతుంది(సచ్చి)అని ఆందోళన చెందు తున్నారు రైతులు. వేరు తెగుళ్లు స్వాగడంతో నివారణ కొరకుఏ మందు కొట్టాలో అర్థంకాక రైతులు ఇబ్బంది డుతున్నారు. అయిన ముక్కుల గ్రామంలో రైతులువేసిన పప్పుశనగా పంట పైరుకువేరు



తెగుళ్లుసోకనముతో పంట చేతికి అందుతుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.సంబంధితవ్యవసాయ అధికారులు పప్పు శనగ పంటను పరిశీలించి వేరు తెగుళ్ళ నివారణకు సంబంధించిన మందు పిచికారి చేసేందుకు రైతులకు వివరించాలని రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను కోరారు.



## లేపాక్షి లో రసాయనిక ఎరువుల అంగడి ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి, లేపాక్షి :

మండల కేంద్రమైన లేపాక్షి లోని భాగ్యలక్ష్మి ఎంటర్ప్రైజెస్ ఫర్టిలైజర్ షాప్ ను శుక్రవారం తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం గోడౌన్లో స్టాక్ ఎంత ఉన్నదో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ బాలకృష్ణకు పలు సూచనలు,సలహాలు అందజేశారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు రెండు, మూడు బస్తాల యూరియాను మాత్రమే అందజేయాలన్నారు. అధిక ధరలకు విక్రయించరాదన్నారు. ఎరువుల రేట్లకు సంబంధించిన సూచిక బోర్డును ప్రదర్శించాలన్నారు. స్టాక్ రిజిస్టర్ కు, గోడౌన్ లో ఉన్న ఎరువుల స్టాకు కు సమానంగా ఉండాలని సూచించారు.

## న్యాయమిత్ర పథకం అమలు చేయాలని న్యాయవాదుల ర్యాలీ - నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం అంబేద్కర్ సర్కిల్ వరకు న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో నినాదాలు చేస్తూ న్యాయమిత్ర అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు వన్నేరువప్ప, రామచంద్రారెడ్డి, ఇందాద్ మాట్లాడుతూ, గతంలో వైకాపా ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులను ఆదుకునేందుకు లా నేస్తం పథకం కింద ప్రతినెలా రూ.5 వేలు అందిస్తూ ఆదుకోవడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జూనియర్ న్యాయవాదుల సంక్షేమానికి ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ప్రస్తుత మంత్రి నారా లోకేష్ తాము అధికారంలోకి వస్తే జూనియర్ న్యాయవాదులను ఆదుకునేందుకు ప్రతినెల న్యాయమిత్ర పథకం పేరిట అర్హులైన వారందరికీ రూ.10 వేలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు జూనియర్ న్యాయవాదుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే జూనియర్ న్యాయవాదులను ఆదుకునేందుకు న్యాయమిత్ర పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మురళి, ఉదయ్ సింహారెడ్డి, అబ్దుల్లా, అజయ్, బాబావలి, రసూల్ బి, పవిత్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.





## హీలింగ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ ఆరాధన

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండల కేంద్రంలో జీసస్ హీలింగ్ చర్చిలోక్రిస్మస్ ఆరాధన దేవునికి మహిమకరంగా ఘనంగా గురువారం జరిగింది. జీసస్ హీలింగ్ చర్చిఅధ్యక్షులు బ్రదర్ ఏసన్న మాట్లాడుతూఏసు క్రీస్తు ప్రభువుల నశించిన దానిని వెతికి రక్షించుటకు ఏసుప్రభుఈలోకమునకు వచ్చనని తెలియజేయడం జరిగింది. జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సిస్టర్ హెప్సిబా మాట్లాడుతూఆకాశంలో నక్షత్రం మార్గము చూపిస్తుందని తెలియజేయడం జరిగింది. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది.నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈఆరాధనలోబ్రదర్ వైయోబు బ్రదర్ ఎస్ నగేష్ సంఘ పెద్దలు యవనస్తులు అధిక సంఖ్యలోవిశ్వాసులు పాల్గొన్నారు.



## రెచ్చిపోయిన దొంగలు.. నాలుగు గృహాల్లో చోరీ

రెండున్నర లక్ష రూపాయలు నగదు, 26 తులాల బంగారం దొంగతనం



పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లో రెచ్చిపోయిన దొంగలు నాలుగు గ్రహాలలో 2.50 లక్షల రూపాయల నగదు ఒక గృహంలో26 తులాల బంగారం దొంగతనం బుధవారం రాత్రి జరిగింది.పెద్ద దోర్నాల మండలం పెద్దదోర్నాలోదొంగలు రెచ్చిపోయారు.ఒకేసారి నాలుగు నివాస గృహాలలో చోరీలకు జరిగింది. మూడు గృహాలలోవిలు వైనవేమీ లభించలేదు.ఒక గృహంలో బంగారం, ఆర్ఎంపీకి చెందిన బాదుర్ల మోటార్ సైకిల్ దొంగతనం జరిగింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు.స్థానిక ఇందిరానగర్ పరిసర ప్రాంతంల లో బుధవారం అర్ధ రాత్రి పల్లా శివ,బాలకృష్ణ. సుబ్బయ్య, రమేష్ గృహాలకు తాళాలు వేసివివిధ పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లి



ఉన్నారు.బాలకృష్ణ, సుబ్బయ్య, రమేష్ గృహాలలోచోరీలకు యత్నించినప్పటికీ విలువైనవేమీ దొరకలేదు. వ్యక్తి గత పనుల నిమిత్తం కుటుంబంతోకలిసి నర్సరావుపేట వెళ్లిన పల్లా శివ ఇంట్లో26 తులాల బంగా రం,రెండున్నర లక్షల రూపాయల నగదుల ను దొంగలు దోచుకెళ్లినట్లు పోలీసులకు శివ ఫిర్యా దు చేశాడు.ఆర్ఎంపీ బాదుల్లా బైకును దొంగలు ఎత్తుకెళ్లారు. వీటిపై సమాచారం అందుకున్న యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ ఎస్సై వెంకట రమణ య్యలు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మార్కాపురం నుండి పోలీస్ క్లూస్ టీం సీసీ కెమెరాను,పుట్టేజి,వేలిముద్రలు సేకరించారు.సీసీ కెమెరాలో ఒంటిగంట 4 oనిమిషాల మధ్యలో దొంగతనానికి పాల్పడినట్లు సీసీ కెమెరాలు నమోదు అయినట్లు అజయ్ కుమార్ ఎస్సై వెంకట రమణయ్యలు తెలిపారు. దొంగలు స్వెటర్లు ధరించి మొహాలకు మంకీ క్యాపులు, మా స్కూలువేసుకొని ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనం జరిగిన తీరుపై పలు కోణాలలోపోలీసులు విచారిస్తున్నారు. చుట్టుపక్క ప్రాంతాల సీసీ కెమెరాలను కూడా పరిశీలించి దొంగల ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దోర్నాల మండలం, మర్రిపాలెం గ్రామంలో జి ఏ పి పొలంబడి కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం మరిపాలెం గిరిజన గ్రామంలో వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలోజి ఏ పి పొలంబడి కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈకార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ విధానం



ప్రయోగాత్మకంగారైతుల పొలాల్లోమట్టి తీసే విధానం,ల్యాబ్ పంపించే విధానం,గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.విత్తనశుద్ధి గురించి తెలియజేసారు,సేంద్రియ ఎరువులు,పచ్చి రొట్ట పంట జనము,పిల్లి పెసర విత్తనాలు వేసుకొని 30 రోజుల తరువాత భూమి లోకలియాదున్ని నాట్లయితే భూమికి పై పాటుగాఎరువులు అవసరం ఉండదు అన్నారు.రైతులందరు తొలకరి లోముందుగా జనము పంటను వేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమం లో వి ఏ ఏ. వి.పరిపూర్ణ,ఎన్జీవో ఎన్జీవోప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
శనివారం 27, డిసెంబర్ 2025

# ఏలూరులో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి వేడుకలను ఏలూరులో కాపు బలిజ సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీ వద్ద ఉన్న రంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వంగవీటి రంగా పేదల కోసం చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఆయన సంపాదించుకున్న స్థానం చిరస్మరణీయమని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్ని కులాలను సమానంగా సమాంతరంగా చూసే మానవతావాది పేదల హక్కుల కోసం పోరాడుతూ ఆ పోరు బాటలో ప్రాణాలు అర్పించిన మహోన్నత మహా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, కూటమి నాయకులు అందరూ కలిసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఎన్ని తరాలైనా గాని రంగఆశయాలు ప్రజల్లో జీవించే ఉంటాయన్నారు. ఇప్పుడున్న ఈ కొత్త జనరేషన్ రంగా ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.రంగా బాటలోనే మా అధినాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుస్తున్నారని అన్నారు. అంతా మంచి నాయకుడి అడుగు జాడల్లో తాను నడుస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తుది శ్వాస వరకు పేదల పక్షాన నిలబడి ఆఖరి మొగల్రాజపురంలో పేద ప్రజల ఇళ్ల పట్టాల విషయమై వెళ్తున్న రంగాను పోలీసులు అరెస్టు చేయడంతో నిరా హార దీక్ష చేశారని ఆ నిరాహార దీక్షలోనే ఆగం తకుల చేతిలో రంగ హత్య చేయబడ్డారని అన్నారు. వంగవీటి రంగా స్ఫూర్తితో అనేక మంది రాజకీయాల్లో ఉన్నారని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 200 మంది వృద్ధులకు చీరలు, బిస్కెట్లు ,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జిల్లా రైతు అధ్యక్షులు నాగం శివ, కాపు బలిజ సంక్షేమ సేన ఏలూరు అసెంబ్లీ అధ్యక్షులు కంది రంగబాబు, రాం బాబ మధ్యాహ్నపు శివ శంకర్, జనసేన ఏలూరు నగర అధ్యక్షులు వీరంకి పండు, జనసేన నాయకులు,అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మారం హనుమంతరావు (అను), భారీ సంఖ్యలో కాపు బలిజ సంక్షేమ సేన సంఘ నాయకులు,రంగా అభిమానులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్.ఆర్.ఐ.టీ లో డిఫెన్స్ సైన్స్ కాన్క్లేవ్-2026




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

దేశ రక్షణ శాస్త్ర రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలపై చర్చించేందుకు 'డిఫెన్స్ సైన్స్ కాన్క్లేవ్-2026' ను ఫిబ్రవరి 5, 6 తేదీల్లో ఆగిరిపల్లి ఎన్.ఆర్.ఐ. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఆర్.ఐ. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫార్మసీ, హైదరాబాద్ ఆధారిత ఏఎస్టీసీ సంస్థలతో కలిసి నిర్వహిస్తోంది. భారత రక్షణ శాస్త్రానికి పునాదులు వేసిన సూరి భగవంతం, అబ్దుల్ కలాం సేవలను స్మరించుకుంటూ ఈ కాన్క్లేవ్ నిర్వహిస్తున్నారు. సూరి భగవంతం ఆగిరిపల్లి ప్రాంతానికి చెందినవారు కావడం విశేషం. ఫిబ్రవరి 5న యువ శాస్త్రవేత్తల ప్రజెంటేషన్లు, రాకెట్ లాంచింగ్ డెమో, ఫిబ్రవరి 6న రక్షణ శాస్త్ర నిపుణుల కీలక ప్రసంగాలు జరుగనున్నాయి. ఈ కాన్క్లేవ్ ద్వారా యువతను రక్షణ శాస్త్ర పరిశోధన, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## నారా లోకేష్ విద్యామృతం"తో 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల పౌష్టికాహారం

-మంత్రి కొలుసు పార్థసారథి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

"ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం" అని రాష్ట్ర గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆయన తండ్రి సర్గీయ మాజీ ఎంపీ కొలుసు పెద రెడ్డయ్య పేరుతో ఏర్పాటు చేసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు "నారా లోకేష్ విద్యామ ృతం" పేరిట నూజివీడు నియోజకవర్గంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు మరియు నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 1,836 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అయ్యేవరకు 100 రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం పౌష్టిక అల్పాహారం అందించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందరరేగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి, దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను పంపిణీ చేసి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆగిరిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కన బోయిన వేణు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

వట్టిగుడిపాడు మెయిన్ సెంటర్‌లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి 37వ వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడిన ధైర్యవంతుడైన నేతగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు క ృషి చేసిన ప్రజానాయకుడిగా రంగా పేరు చిరస్మరణీయం. అనంతరం పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ ప్రెసిడెంట్ పసుపులేటి జోగేశ్వరరావు, ప్రస్తుత తెలుగుదేశం ప్రెసిడెంట్ పిన్ని బోయిన చింతారావు, జనసేన నాయకులు బండారు శివ, దరివేజుల రాము, వైయస్సార్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ కాపు సంఘం ప్రెసిడెంట్ మూడు పూడి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఫారెస్ట్ అధికారి సురేష్కుమార్ దంపతులు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణములో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ది.27 12 2025 శుక్రవారం డిస్టిక్ రేంజ్ ఆఫీసర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎస్ సురేష్ కుమార్ దంపతులతో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు వీరిని ఆలయ కార్యనిర్వణాధికారి ముచ్చల శ్రీనివాసరావు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోఆలయ సుప్రింటెండెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత స్థాయి సాధించాలంటే

# సంకల్పం, కఠోర శ్రమ , మొక్కవోని దీక్ష, అవసరం

## సిద్దార్థ క్వెస్ట్ స్కూల్ లో ఐ.ఏ ఎస్.,ఆశిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆసక్తిగా చర్చా కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జీవితంలో ఉన్నత స్థాయి సాధించాలంటే సంకల్పం, కఠోర శ్రమ , మొక్కవోని దీక్ష, అవసరమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. 'వీర్ బాల దివస్' కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం పెదపాడు మండలం వట్లూరు లోని సిద్దార్థ క్వెస్ట్ స్కూల్ కి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ను ఆ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ ఐ. ఏ. ఎస్., సాధించాలని ఆశిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఐ. ఏ . ఎస్., సాదించేందుకు కలెక్టర్ వెట్రిసెల్వి పడిన కష్టం, తాము ఐ. ఏ . ఎస్., సాదించేందుకు అవసరమైన మార్గదర్శకత్వంపై చర్చా కార్యక్రమం ఆసక్తిగా సాగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు కలెక్టర్ వెట్రిసెల్వి ఐ. ఏ ., ఎస్., సాదించేందుకు ఎలా ప్రేరణ కలిగింది, తల్లితండ్రుల సహకారం, అధ్యయన సమయాలు, ఐ.ఏ . ఎస్., సాధించిన విధానం, తదితర అంశాలను కలెక్టర్ ను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజానికి మనం అనుకున్న రీతిలో సేవ చేయాలంటే ఉన్నత స్థాయితో సాధ్యమన్నారు. తాను ఐ.ఏ.ఎస్. సాధించిన విషయాన్నీ వివరిస్తూ తమిళనాడులో తమ కుటుంబం నివసించే జిల్లాలో తన చిన్నతనంలో వరద సమయంలో అప్పటి జిల్లా కలెక్టర్ విపత్తు నివారణకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన తీరు పరిశీలించి, దాన్ని ప్రేరణగా తీసుకున్నానని, తన తల్లితండ్రులు తనకు పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ఐ. ఏ .ఎస్., సాధించాలన్న ఒక సంకల్పం తీసుకుని, ఏకాగ్రతతో రోజుకు 14 గంటలపాటు కృషిచేసి సాదించానన్నారు. ప్రతీ సబ్జెక్టు పై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఉన్నత స్థాయి సాధించాలంటే రహస్యమేదీ లేదని, ఏకాగ్రతతో చదువుపై మనస్సు లగ్నం చేసి సాధించాలన్న తపనతో చదవడమేనన్నారు. తాను ఐ.ఏ ఎస్., సాధిం చడంలో తన తల్లితండ్రుల ప్రోత్సాహమేన న్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థిని తాను డాక్టర్ అవుదామనుకున్నానని, కానీ మీరు ఇచ్చిన ప్రేరణతో ఐ. ఏ .ఎస్., సాధించే సంకల్పంతో చదువుతానని ధృడంగా చెప్పింది. ఆ విద్యార్థినితో పాటు పలువురు విద్యార్థులు, విద్యార్థినులు తాము కూడా ఐ. ఏ .ఎస్.,స్థాయికి చేరేందుకు కష్టపడి చదువుదామని కలెక్టర్ వెట్రిసెల్వి కి తెలియజేసారు.

## వేలేరుపాడు లో ఘనంగా సిపిఐ పార్టీ శత జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ,) పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా శతజయంతి వేడుకలను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు . మండలంలోని మేడేపల్లి గ్రామం నుండి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరణ చేసి కేక్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన పలువురు నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవటం అంతటి గొప్ప పార్టీలో మనం పని చేయటం ఎంతో గర్వకారణమన్నారు. పేదవాడికి అండగా నిలిచిన ఎర్రజెండా అలుపెరగని, వెనుతిరగని ఉద్యమాలు అనేక పోరాటాలు చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసానిస్తూ సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. వెట్టిచాకిరి, మహిళా సమస్యలు, భూ సమస్యలు, రైతాంగం, కార్మిక, కర్షక వర్గాల సమస్యలపై అనేక ఉద్యమాలు సిపిఐ చేసిందన్నారు. భవిష్యత్తులో ప్రజా శ్రేయస్సు కొరకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యర్ర మధు, మహిళా సమాఖ్య నాయకురాలు రమాదేవి, స్థానిక నాయకులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే ప్రసాద్, కరటం వెంకటేశ్వర్లు, బుడిపిటి జాన్ బాబు, కోటేశ్వరరావు, దుర్గారావు, బంధం నాగేశ్వరరావు, కంగాల గంగరాజు, కాక ముత్యాలరావు, మచ్చ చంద్రరావు, గోపి వర్మ, తొర్లకుంట హనుమంతరావు, తెల్లం మహేష్, పండా హుస్సేన్, మడకం రాజులు తదితరులు పాల్గొన్నారు

## మా గ్రామాలకు బస్సు పునరుద్దించండి మహాప్రభు

-స్త్రీ శక్తి పథకానికి దూరమయం



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

మా గ్రామాలకు ఆర్టీసీ బస్సును పునర్దించండి అంటూ పలు గ్రామాల మహిళలు ముక్తకంఠంతో ఏకరు పెడుతున్నారు. కామవరపు కోట మండలం లోని మద్దిపాటి వారి గూడెం, రామన్నపాలెం, ఈస్ట్ ఎడవల్లి, నల్లగోపు వారి గూడెం గ్రామస్తులకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోటగిరి విద్యాధర రావు పదవీ కాలం ఉన్న సమయంలో ఏలూరు డిపో నుండి వయా ద్వారకాతిరుమల, ఈస్ట్ ఎడవల్లి, రామన్నపాలెం, కామవరపుకోట మీదుగా చింతలపూడి కొరకు బస్సు సర్వీస్ మరియు తాడేపల్లిగూడెం డిపో నుండి వయా ద్వారకాతిరుమల, రాళ్ల కుంట, కొమ్మర, సిహెచ్ పోతేపల్లి, ఈస్ట్ యడవల్లి, రామన్నపాలెం, కామవరపుకోట మీదుగా చింతలపూడి ఈ రెండు సర్వీసులు ఉదయం ఒక ట్రిప్పు మధ్యాహ్నం ఒక ట్రిప్పు తిరిగేవి. చాలా సంవత్సరాల నుండి ఈ బస్సు సర్వీసులను రద్దు చేశారు. ఇందువల్ల ఈ గ్రామస్తులు ప్రయాణించాలంటే బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ఈ రామన్నపాలెం మరియు ఈస్ట్ ఎడవల్లి గ్రామంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ ఈ బస్సు సౌకర్యం పట్టించకపోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. కావున ఇప్పటికైనా ఏపీఎస్ఆర్టీసీ స్పందించి ఈ గ్రామస్తులకు పైన తెలిపిన బస్సు రూట్ ను పునరుద్ధరించి ఈ గ్రామస్తులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఉన్నప్పటికీ ఈ ప్రాంత స్త్రీలు ఎంతో నిరాశ చెందుతున్నారు అని పలువురు మహిళలు తెలియజేశారు. మా గ్రామాలలో ఉన్న బస్సు షెల్టర్లు వివిధ వాహనాలు పెట్టుకోవడానికి తప్ప ప్రయాణికులకు ఉపయోగపడటం లేదని పాపోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతానికి బస్సు ఏర్పాటు చేసి స్త్రీ శక్తి పథకానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి



**ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు**

మండల కేంద్రమైన కుక్కునూరు లో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు కాపు సంక్షేమ సేవ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా నాయకులు నివాళులర్పించారు ఈ సందరరేగా మల్లేల చంటి నాయుడు మరియు కాపు సంక్షేమ సేవా మండల అధ్యక్షులు మాదాస్ సత్యనారాయణ మాట్లాడుతూ రంగా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన విప్లవ నాయకుడని అన్నారు రంగా పదవుల కోసం కాదు ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడని పేదల బాధను తన బాధగా భావించి అన్యాయానికి తలవంచకుండా నిలబడ్డ గొప్ప వ్యక్తిత్వం అయినది అని అన్నారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడిన త్యాగశీలి అని అన్నారు ఆయన జీవితం మనకు నేర్పింది ఒక్కటే అని అన్యాయానికి ఎదురు నిలవాలి ప్రజల పక్షాన ధైర్యంగా పోరాడాలి రంగా త్యాగం యువతకు సూర్తిగా నిలవాలని అన్నారు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజంలో న్యాయం సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం ఈ కార్యక్రమంలో మోహన్ రైతు జిల్లా అధ్యక్షులు చందా గోపరాజు మురళీ మోహన్ ప్రసాద్ వేణు వీరభద్రం నరసింహా రాజు సతీష్ సాయి నిమ్మల వెంకటేశ్వరరావు తేజ పవన్ తదితరులు పాల్గొన్నారు

## బుట్టాయగూడెం పంచాయతీ పునర్వ్యవస్థీకరణపై గ్రామస్తుల మిశ్రమ స్పందన

ప్రజాభూమి, బుట్టాయగూడెం

బుట్టాయగూడెం పంచాయతీ పునర్వ్యవస్థీకరణపై పంచాయితీ ప్రజల నుండి మిశ్రమ స్పందన వెలువడింది. స్థానిక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం పంచాయతీ పునర్వ్యవస్థీకరణ, నూతన పంచాయతీల ఏర్పాటుపై పంచాయతీ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు నూతన పంచాయతీల ఏర్పాటు, పంచాయతీ పునర్వ్యవస్థీకరణ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహిం చిన పంచాయతీ అధికారులు గ్రామసభలో పంచాయతీ ప్రజలు వెలిబుచ్చిన అభిప్రా యాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తామని పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు తెలిపారు. బుట్టాయగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ అధ్యక్షత న జరిగిన ఈ గ్రామ సభకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్ర మోహన్, ఉపసర్పంచ్ కుందుల శ్రీనివాస్, ఎంపీటీసీ తెల్లం రమణ, ఈవోపిఆర్డి ఇ ఎస్ ఎస్. శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజనీతి కలిగిన నేత అటల్ బిహారీ వాజ్పాయ్

- వికసిత భారత్ 2047 దిశగా మోదీ ప్రయత్నం.
- త్వరలో అమలాపురంలో అటల్జీ విగ్రహం ఏర్పాటు.
- కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బీహార్ వాజ్పేయి నిస్వార్థ రాజనీతి కలిగిన దేశం గర్వించదగ్గ మహానేతని ఆయన నైతిక విలువలతో రాజకీయం చేసి దేశ అభివృద్ధిలో ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. వాజ్పేయి శత జయంతి ఉత్సవం అటల్ స్మృతి సంవత్సరం కార్యక్రమ వేడుకలు కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలో మండల అధ్యక్షులు పుణ్యమంతులు శివాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరవ్వగా ప్రముఖ వ్యాపారవేత్త ముంబై నివాసి తెలుగు అకాడమీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నండూరి శ్రీనివాస్ దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన దుప్పట్లు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, ఓబీసీ నాయకులు చందాల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా వృద్ధులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సలాధి వీరబాబు మాట్లాడుతూ భారతదేశాన్ని రాజకీయ చరిత్రలో ఒక నిస్వార్థ రాజనీతి కలిగిన రాజకీయాలు చేసి, ప్రత్యర్థులతో కూడా శభాష్ అనిపించుకుని దేశాన్ని అంత్యోదయ సిద్ధాంతంతో ముందుకు నడిపించిన మహాయోధులు వాజ్పేయి అని స్వర్ణ చతుర్భుజి సర్వ శిక్ష అభియాన్ రైతులకు క్రెడిట్ కార్డులు వంటి అనేక కార్యక్రమాలు నూతనంగా ప్రారంభించి ప్రోక్రాన్ 2 అణు పరీక్ష చేసి భారత దేశ శక్తిని గొప్పతనాన్ని సాటి చెప్పిన మహనీయుడని ఆయన గతంలో దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈరోజు సుపరిపాలన దినోత్సవం కూడా యావత్ భారతదేశం జరుపుకుంటుందని ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రజలందరూ సుభిక్షంగా ఆనందంగా ఉండాలని కోరుకొంటూ ఈ కార్యక్రమాన్ని ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

వికసిత భారత్ 2047దిశగా నరేంద్ర మోడీ కూడా ఆయన బాటలోనే పయనిస్తూ దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని వీరబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అటల్జీ విగ్రహాలు అత్యధికంగా రాష్ట్ర అధ్యక్షులు ఇప్పటికే ఏర్పాటు చేశారని త్వరలో కోనసీమ జిల్లా అమలాపురంలో కూ డా ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలి యజేశారు. ఆత్మీయత, అనుబంధం సహచర జనులందరికీ పరమాత్మ ఇచ్చిన కరుణా ప్రేమలను పంచడం, ధర్మ జీవనంకై వేసే ప్రతి అడుగూ అందరి మంచి కోరి స్ఫూర్తిదాయ కంగా ఉండాలన్నారు.మన ప్రవర్తన ప్రతిక్షణం ఆనందం ఊరు కానీ ఊరు మన ఊరు అయినా ఎవరైనా విశాల హృదయంతో పరమాత్మ స్వరూపంగా భావించి మన హృదయా నికి మేళవించ గలిగితే అడుగడుగునా ఆనంద మయంగా జీవించగలమని వీరబాబు పేర్కొన్నారు. ప్రతిక్షణం అందరితో కలిసి ఉంటే అందరితో ప్రేమను పంచుకుంటే సేవలో అందరికీ సేవ చేస్తూ సేవా మార్గంలో నడిపిస్తే సంతోషమే సగం బలం, ఆ అందరి సంతో షమే సంపూర్ణ బలంగా ఉంటుందని అభిప్రా యపడ్డారు. కార్యక్రమంలో మదన గోపాల స్వామి ఆలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్, మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కా శ్రీని వాసరావు, ఓబీసీ మోర్చా ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎం ఏడుకొండలు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్ పెద్దలు అధిక సంఖ్యలో తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ను కలిసిన పార్లమెంటరీ కమిటీకి ప్రతినిధులు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజవర్గం నుంచి అమలాపురం పార్లమెంటరీ కమిటీలో సిర్రా సురేష్, వెంకటేశ్వరరావు గంగరాజు పార్లమెంట్ కార్యదర్శులుగా, వనుం వీర బ్రహ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమింపబడ్డారు. ఈసందర్భంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యంలను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఇచ్చిన గౌరవంతో పార్టీ అభివృద్ధికి,పార్టీ కార్యకలాపాలను, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలో పేతం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, దిగుమర్తి వీరబాబు, మందపల్లి వంశీ, కందవల్లి శ్రీనివాసరావు, నియోజవర్గ కూటమి నాయకులు,ఇందాసి వెంకటస్వామి, కే గంగవరం మండల అధ్యక్షులు పెందుర్తి కుమార్, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధలో ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో రూరల్ బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్పేయ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్,రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు వాజ్పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలలో నైతిక విలువలు పాటించిన మొహెూన్నత వ్యక్తి వాజ్పేయ్ అని జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం,భారత దేశాన్ని అను శక్తి దేశంగా తీర్చి దిదారని, సర్వ శిక్ష అభియాన్ ప్రవేశపెట్టి అందరికీ విద్యని అందించి విద్యారంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రి వీరబాబు,భలే బాబురావు సలీమ్ వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, గంగన్న, గొల్లపల్లి సుబ్బారాయుడు, ముద్దాల వీరబాబు, నాగంపూడి సత్తిబాబు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల పక్షాన కమ్యూనిస్టు పార్టీలు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

భారత కమ్యూనిస్టు పార్టీ 101 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు డాక్టర్ చెలికాని స్టాలిన్ గారు ఎగురవేశారు. ఈ సందర్భంగా స్టాలిన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వి. గోపాలరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రాము మాట్లాడుతూ రష్యాలో జరిగిన అక్టోబర్ 17 మహా విప్లవం వెలుగులో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో శ్రమజీవులు పక్షాన మార్క్సిజం సిద్ధాంతం ఆధారంగా కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. భారతదేశంలో డిసెంబర్ 26 1925 వ తేదీనా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్పూర్ నగరంలో ఎస్.కె. ఘాటే అధ్యక్షతన భారత్ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) ఏర్పడిందని అన్నారు. ప్రారంభం నుండే వలసపాలకులైన బ్రిటీష్ ప్రభుత్వం అనేక కుట్ర కేసులతో నిర్బంధాన్ని ఎదుర్కొంటూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని డిమాండ్ చేసిందన్నారు స్వాతంత్రం అనంతరం జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు, పేద వ్యవసాయ కార్మికుల కోసం భూసంస్కరణ చట్టం, బ్యాంకులు జాతికరణ, రాజాభరణాల రద్దు, ప్రజలందరికీ విద్యుత్తు నీటిపారుదల ప్రాజెక్టులు, పేదలకు ఇల్లు లాంటి అనేక కార్యక్రమాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించారనీ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక రంగాల సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల స్థాపించేలాగాఒత్తిడి చేసి దేశంలో సామాజిక న్యాయం, నిరుద్యోగం సమస్యలు పరిష్కరించడంలో సిపిఐ కీలకపాత్ర వహించిందని తెలిపారు నష్టపోతున్న కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు చేసే పోరాటాలకి అండగా నిలుస్తూ అటు పార్లమెంట్ లోను ఇటు బయట ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారాన్ని ప్రయత్నం చేస్తుంది అన్నారు. భవిష్యత్తులో పార్టీని బలాపేతం చేయడానికి బలమైన ప్రజా సంఘాల ఏర్పాటు చెయ్యాలి అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మోసపూరిత విధానాల అవగాహన చేసుకుని ప్రజలతో కలిసి తిప్పికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు పార్టీ ఉద్యమాల మీద పాటలు పాడి కార్యక్రమాన్ని ఉత్సాహపరిచారు. జి రాము, ఎం.ప్రేమనం దం, ఎస్. శారదా దేవి, బి రామకృష్ణ, యు. రాంబాబు, వి .కృష్ణమూర్తి, కృష్ణజి రాజు, ఏ .మాచరావు, ఎం .గోపి, బి సత్యనారాయణ, నాగమణి, సరోజ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ 1989 ప్రకారం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ గా రామచంద్రపురం ఆర్డీవో అఖిల, డి.ఎస్.పి రఘువీర్లు హాజరై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులగురించి ,వసతి గృహాల్లో సమస్యలు, డివిజన్ పరిధిలో ట్రాఫిక్, తదితర సమస్యలపై చర్చించారు.వివిధ మండలాల తాసీల్దార్లు , ఎంపీడీవోలు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధ లో సర్పంచ్ ఆధ్వర్యంలో వీర బాల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో వీర బాల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు, దక్షిణా మూర్తి తదితరులు అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమార్తెలు ఫతే సింగ్, జోరూవర్ సింగ్ ధైర్య సాహసాలు గురించి వక్తలు కొనియాడారు.చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి విద్యతో పాటు ధైర్యసాహసాలు కలిగి ఉండాలని హితువు పలికారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విలసవిల్లిలో వంగవీటి రంగా 37వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో రంగా సెంటర్లో గల విజయవాడ తూర్పు మాజీ ఎమ్ ఎల్ ఏ స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని రంగా అభిమానులు గణంగా నిర్వహించినారు,గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రంగా పేదవారికి చేసిన సేవలను కొనియాడినారు,ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్ సిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్ 'కోలా ఏసు 'బళ్ళ సతీష్,నందుల సత్య' బీమవరపు నరేష్ 'ఆకుల సుబ్రహ్మణ్యం' గుండుమోగుల చంటి' ఉంగరాల నాగేశ్వారావు ' పుత్సల ఏసు 'గుండు మోగల రామకృష్ణ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత రంగా.

- మోహన్ రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి.
- జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

పేదల పెన్నిధిగా, అన్ని వర్గాలకు నేనున్నానంటూ అండగా నిల్చిన మహనేత వంగవీటి మోహన రంగా అని రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు.ఈమేరకు శుక్రవారం వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం నియ్మోజకవర్గ పరిధిలో రంగా విగ్రహానికి పలుచోట్ల పార్టీలకు అతీతంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాడు రంగా ప్రజలకు చేసిన సేవలకుగాను గతించి సుమారు నాలుగు దశాబ్దాలు గడిచినా ఈనాటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే క్రమంలో దుష్టశక్తుల చేతుల్లో అశువులు బాశారని ఈసందర్భంగా అవేదన వ్యక్తం చేశారు. రంగా జీవించి ఉంటే రాజకీయాల్లో ఉన్నతస్థానానికి ఎదిగేవారని, రాష్ట్రానికి సేవలు అందించేవారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం పట్టణంలో స్థానిక చప్పిడి వారి సావరం స్వర్గీయ వంగవీటి మోహన్రంగా విగ్రహం వద్ద రంగా రాధా మిత్రమండలి , కాపు సంఘం కాపు పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, కనకాల వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పెంటపాటి శ్రీను పోతంశెట్టి కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి పెదబాబు , నంబుల నాగు,గొల్లపల్లి కృష్ణ , దొడ్డ దుర్గాప్రసాద్ , పిట్ట నాని ఆకుల పెద్ద కంచుమర్తి బాబురావు, లకాని పద్మ ,కమల కుమారి , పసుపులేటి సత్తిబాబు , తాడిమల్ల సత్తిబాబు ,పడాల బాబి, కొమ్మన నాగేశ్వరరావు, బుదేటి బాబి నల్లా బ్రదర్స్నున్న చిట్టిబాబు కొండేటి శీను ,సంపత్ ,పోలిశెట్టి నాగు ,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా... కోనసీమను తీర్చిదిద్దడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పాల్గొని జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.నాలుగు అంచెల సమన్వయంతో కేంద్ర హెూంశాఖ సూచించిన నాలుగు స్థాయిల సమన్వయ విధానాన్ని జిల్లాలో పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే ధ్యేయంగా పోలీస్, రెవెన్యూ, అటవీ, ఎక్సైజ్ శాఖలు పని చేయాలని కలెక్టర్ సూచించారు.జాతీయ రహదారులు మార్గాల్లో రవాణా శాఖ, మరియు పోలీస్ అధికారులు ఉమ్మడిగా అకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా 'ఈగిల్' విభాగం నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.విద్యాసంస్థల్లో 'ఈగిల్ క్లబ్లు': జిల్లాలో ఇప్పటికే 608 పాఠశాలలు, 39 జూనియర్ కళాశాలలు, 14 ఐటిఐలలో ఈగిల్ క్లబ్లు ఏర్పాటు చేశామని, త్వరలో డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా వీటిని విస్తరిస్తామని అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 1380 అవగాహన సదస్సులు నిర్వహించగా, సుమారు 3,62,142 మంది ప్రజలు భాగస్వాములయ్యారు. ప్రతి విద్యాసంస్థలో ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు చట్టం కింద 17 కేసులు నమోదు చేసి, 94 మంది నిందితులను గుర్తించగా, అందులో 70 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. దాదాపు 23.500 కిలోల గంజాయి, 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అమలాపురం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న డీ–అడిక్షన్ సెంటర్ ద్వారా వ్యసన బాధితులకు మెరుగైన వైద్యం మరియు పునరావాసం కల్పించాలని అధికారులను కోరారు.జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ లేదా గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, వ్యవసాయ, వైద్య, విద్యా మరియు ఎక్సైజ్, రవాణా శాఖలకు చెందిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 27 డిసెంబర్ 2025


# నిధుల వినియోగం ఆపండి

- పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
- జిల్లా పరిషత్తు, మండల పరిషత్తులకు చేరిన ఉత్తర్వులు

( ప్రజా భూమి, అనంతపురం బ్యూరో )

పంచాయతీలు, వాటి పరిధిలోని గ్రామాలలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తు కార్యాలయాలకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం చేయరాదని స్పష్టమైన ఆంక్షలు విధించింది. దీంతో జిల్లాల్లోని అధికారులు మండల పరిషత్తులకు, గ్రామ పంచాయతీలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు విధిగా పాటించాలని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. వాస్తవానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం మరో మూడు నెలల్లో ముగియనున్నది. ఈ నేపథ్యంలో ఆర్థిక సంఘం నిధులను ఖాళీ చేసేందుకు పంచాయతీల్లోని సర్పంచులు చురుగ్గా యత్నిస్తున్నారు. పాత పనుల బిల్లులు చెల్లించాలని కార్యదర్శులపై కొందరు సర్పంచులు ఒత్తిడి చేస్తున్నారు. గ్రామాల్లో చేయని పనులకూ బిల్లులు సృష్టిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో వచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కార్యాలయం అప్రమత్తమైంది.

జిల్లాపరిషత్ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో ఇటీవల నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై లోతుగా చర్చ నడిచింది. దీంతో నిధుల వినియోగం తాత్కాలికంగా నిలిపివేయాలని, ఎలాంటి బిల్లులూ చెల్లించవద్దని ఉన్నతాధికారులు ఆదేశించారు. మళ్లీ ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కూడా సూచించారు.

## వీరభద్రాలయాన్ని సందర్శించిన ఏపీ హైకోర్టు జడ్జి

ప్రజా భూమి, లేపాక్షి :



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కిరణ్మయి మాండవ కుటుంబ సభ్యులతో పాటు శుక్రవారం సందర్శించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు జడ్జి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మంటపంలోని లేపాక్షి డిజైన్లు, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు, వ్రేలాడే స్తంభం, ఆలయ గర్భగుడిలో పై కప్పుకు వేసిన వీరభద్ర స్వామి తైల వర్ణ చిత్రం చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి జడ్జి దంపతులను మెమెంటో తో సత్కరించారు. వారి వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## సమాజంలో హింసకు గురవుతున్న మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చు..

**– : ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



సమాజంలో హింసకు గురవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను అనంతపురము గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చన్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్ న్యాయ సహాయము, పోలీసు సహాయము, వైద్య సహాయము షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పిడి ఈ.అరుణకుమారి, జిల్లా మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ డా.బి.యన్. శ్రీదేవి, సి.డి.పి.ఓలు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది డి.సి.పి.ఓ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మైసూర్ లో సి ఎస్ ఆర్ టి ఐ ను సందర్శించిన: ఎంపీ అంబిక

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి





కర్ణాటకలోని మైసూరులో ఉన్న సెంట్రల్ సెరికల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (సిఎస్ఆర్ టిఐ) ను శుక్రవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సందర్శించారు. ప అభివృద్ధి కోసం అ రిసెర్చ్ అండ్ లు సాధిం చేందుకు ట్టు గూళ్ల పెంపకం, మల్బరీ మొక్కల డ్వాన్స్డ్ టెక్నాలజీ వినియోగం, అలాగే డెవలప్మెంట్ ద్వారా ఉత్తమ ఫలితా శాస్త్రజ్ఞులు నిర్వహిస్తున్న పరిశోధనలను ఎంపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ ఆధునిక పరిశోధనలు పట్టు పరిశ్రమకు, రైతుల ఆదాయవృద్ధికి ఎంతో దోహదపడతాయని విశ్వసిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్టిఐ అధికారులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా భూమి, లేపాక్షి :



మండల కేంద్రమైన లేపాక్షి లో సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ నూరవ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఆర్ నగర్లో సీనియర్ సిపిఐ నాయకులు నారాయణరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఐదు కల్లు సదాశివ నగర్ లో జిల్లా నాయకులు శివప్ప సిపిఐ జెండాను ఎగరవేశారు. అనంతరం వీకే నగర్ లో మండల సిపిఐ కార్యదర్శి గౌతం కుమార్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం గత 100 సంవత్సరాలుగా సిపిఐ పోరాటం చేస్తూనే ఉందన్నారు. లేపాక్షి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మూడు కాలనీలు ఏర్పాటయ్యాయన్నారు. భూ పోరాటం కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుల్జారు, రోజా, జగదీష్, సిద్ధప్ప, నాగరాజు, సుమన్, గోవిందు లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి

**–రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతు సేవా కేంద్రంలో పనిచేసే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వస్తున్న రాయితీలను వివరించి మెరుగైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సూచించారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండలం కగ్గల్లు రైతు సేవా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీ, నిల్వలు, పంటల సాగు వివరాలు, సమస్యల గురించి రైతులతో చర్చించారు. యూరియాను వివిధ పంటల మోతాదు ప్రకారం ఎరువులు వాడాలని, అధికంగా వాడకం వల్ల భూమి, నీటి కాలుష్యం పెరగడమే కాకుండా తెగుళ్లు ఎక్కువ సోకుతాయని సూచించారు. ఎరువులకు ఎలాంటి ఇబ్బంది లేదని అవసరమైన మేరకు జిల్లా వ్యాప్తంగా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో పని చేసే ఉద్యోగులు అంకిత భావంతో ఉంటూ ఎప్పటికప్పుడు రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అధికారులతో ఈ ప్రాంతంలో అత్యధికంగా సాగు చేసే పంటలు, పంటల సాగుకు సంబంధించిన గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, విస్తరణ అధికారులు పుష్పలత, శంకర్ రెడ్డి, ఆర్.ఐ అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం రైల్వే పాఠశాలలో ఘనంగా ‘వీర్ బాల్ దివస్’

- ధర్మవరం, తాడిమర్రిలో ‘వీర్ బాలల’ త్యాగానికి ఘనంగా నివాళి
- “ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీర్ బాలలు నేటి తరానికి ఆదర్శం” : హరీష్ బాబు
- వీర్ బాలల త్యాగం ప్రపంచ చరిత్రలో అరుదైనది” : హరీష్ బాబు
- “సత్యం, ధర్మం కోసం నిలబడిన వీర్ బాలల ధైర్యం అపూర్వం” ని హరీష్ బాబు
- “వీర్ బాలల వీరత్వం భారతీయ సంస్కృతి గొప్పతనానికి ప్రతీక” : హరీష్ బాబు

ప్రజాభూమి, ధర్మవరం

చరిత్రలోనే అత్యంత సహసోపేతమైన ఆత్మత్యాగానికి ప్రతీకగా నిలిచిన ‘వీర్ బాల్ దివస్’ కార్యక్రమాన్ని శుక్రవారం ధర్మవరం పట్టణం కొత్తపేట లో గల ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ బాలుర పాఠశాల (రైల్వే స్కూల్) లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంను ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... గురు గోబింద్ సింగ్ జీ సాహిబ్జాదాలైన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేహ్ సింగ్ లు అత్యంత చిన్న వయసులోనే ముఘల్ పాలకులు చేసిన అమానుష ఒత్తిళ్లను ధిక్కరించి, మతాంతరం చేయకుండా ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వారి ధైర్యం ప్రపంచ చరిత్రలోనే అరుదైనదని పేర్కొన్నారు. ప్రాణాలను కాపాడుకోవడం కంటే ధర్మాన్ని కాపాడుకోవడమే గొప్పదని వారు తమ ఆచరణతో చూపించారని అన్నారు. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ భయానికి తావు ఇవ్వకుండా సత్యం, న్యాయం, ధర్మం వైపు నిలబడి వీర్ బాలలు చూపిన సాహసం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతుందని తెలిపారు. వారి త్యాగం కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాకుండా,



ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి, ధైర్యం, త్యాగ భావనను నాటే శాశ్వత ఆదర్శమని హరీష్ బాబు వ్యాఖ్యానించారు. తదుపరి తాడిమర్రి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ‘వీర్ బాల్ దివస్’ కార్యక్రమంలో కూడా పాల్గొని అక్కడి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు ధైర్యం, నైతిక విలువలు, క్రమశిక్షణ, త్యాగ భావనలను అలవర్చుకోవాలని, అప్పుడే వారు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సూచించారు. వీర్ బాల్ దివస్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశ చరిత్ర పట్ల అవగాహనను పెంపొందించడమే కాకుండా, ధర్మం, సత్యం, న్యాయం వంటి విలువల ప్రాముఖ్యతను తెలియజేసి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే శక్తి కలవని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, విజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షులు దేవర రాము, చంద్రమౌళి, మైనార్టీ నాయకులు నబి రసూల్, బోయ నరసింహులు, వడ్డే శీనా, జింకా ప్రవీణ్, నాగభూషణ, శారదమ్మ, బీరే విజయలక్ష్మి, సాకే రవికుమార్ పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

**-ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవ వేడుకలు.. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**

ప్రజా భూమి, ధర్మవరం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధర్మవరంలోని శివానగర్లో నేతన్న విగ్రహం దగ్గర పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు విచ్చేసి సిపిఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ100 సంవత్సరాల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం రాకముందే 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పనిచేస్తుందని గుర్తు చేశారు. భారత దేశ స్వతంత్ర



ఉద్యమంలో అగ్ర బాగానే ఉండి పోరాటం చేసిన పార్టీ సీపీఐ అని తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు సాగించి భారత దేశంలోని ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. దేశంలో వెట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ నాయకత్వమే పోరాడిందన్నారు, దేశంలో శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కోసం వేతనాల కోసం న్యాయబద్ధమైన సామాజిక భద్రత కోసం పోరాడిందన్నారు. ఉద్యోగ భద్రత విద్యార్థి యువజన సంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలు క్రియాశీలకంగా నడిపిందన్నారు,రైతు సంఘాల ద్వారా దున్నేవాడికి భూమికోసం నాణ్యమైన ధరల కోసం పోరాటం చేపట్టిందన్నారు. మహిళా సంఘాల ద్వారా వారిలో చైతన్యం పెంపొందించి వారి హక్కుల కోసం సమాన వేతనాల కోసం అనేక సమస్యల పైన దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం ద్వారానే ముఖ్యమైన రాజకీయ పార్టీగా గుర్తింపు పొందింది అన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి వంటి మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకురావడానికి తప్పు పట్టారు.ఒకవైపు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల పైన విపరీతంగా భారం మోపుతూ నిత్యవసర సరుకులు,పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారన్నారు.ప్రభుత్వ ఆస్తులన్నీ కూడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పుతున్నారన్నారు. ఎంతో మంది ప్రాణ త్యాగాలతో మన రాష్ట్రానికి తీసుకువచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడాన్ని కమ్యూనిస్టు పార్టీగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇస్తామని మాట మార్చి ప్రత్యేక హోదా



ఇవ్వకుండా విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన చిన్న చూపు చూస్తుందన్నారు. దేశంలో దళితులు ముస్లింలు గిరిజనుల పైన విపరీతంగా దాడులు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పైన పోరాటాలు సాగించాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో ఉన్నటువంటి వారికి అనేక హామీల వర్షం కురిపించారు కానీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్న వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు 1500 జమ చేస్తామని ఇచ్చినటువంటి హామీ నేటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు కల్పించారు కానీ కనీసం మహిళలకు బస్సులో కూర్చోవడానికి సీట్లు కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు ఒక బస్సులో 100 నుంచి 200 మంది దాకా ప్రయాణిస్తున్నారని ప్రజల సంఖ్యకు అనుకూలంగా బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ప్రజలకు విద్య వైద్యం దూరం చేస్తున్నారని మండిపడ్డారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఖమ్మంలో జనవరి 18న జరిగే శతజయంతి ఉత్సవ వేడుకలో పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు నిచ్చారు... ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శులు ఎర్రంశెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు, వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, పట్టణ నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు, శ్రీధర్, విజయభాస్కర్, వెంకటేష్, కొండ, మీటర్ రీడర్స్ నాయకులు దస్తగిరి, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే.. అన్ని విధాలా సహకరిస్తాం


- ఉద్యోగం సాధించడం కాదు.. ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి
- స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ లో మెగా జాబ్ మేళా యువతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు స్థాపించే వారికి మా వైపు నుంచి పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నగరంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. 15 కంపెనీల్లో వివిధ స్థాయిల్లో ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహించగా పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు. వీరిలో కొందరు ఉద్యోగాలు సాధించారు. వీరికి ఎమ్మెల్యే దగ్గుపాటి నియామక పత్రాలు అందజేశారు. ముందుగా ఆయన జాబ్ మేళా నిర్వహించిన కంపెనీల ప్రతినిధులతో, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతతో



మాట్లాడి వారు ఎక్కడి నుంచి వచ్చారు, ఏం చదువుకున్నారన్నది తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారన్నారు. ఇది గతం కంటే మెరుగ్గా పని చేస్తోందన్నారు. ఈ 18 నెలల కాలంలోనే 6సార్లు నగరంలో జాబ్ మేళాలు నిర్వహించారన్నారు. ఈ రోజు మారుమూల చిన్న పల్లెటూరులో ఐదారు మంది సాఫ్ట్ వేర్లు కనిపిస్తున్నారన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు చేసే వారి సంఖ్య కూడా పెరిగిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం అన్నారు. సీఎంతో పాటు




మంత్రి నారా లోకేష్ ఎంతో శ్రమించి విశాఖలో జరిగిన సమ్మిట్ లో 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. 16లక్షల ఉద్యోగాలు వచ్చే విధంగా ఎంఓయూలు కుదుర్చుకున్నారన్నారు. ఈ ఐదేళ్లలో 20లక్షల మందికి తక్కువ కాకుండా ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ఏ రంగంలో అయినా సరే యువత కష్టపడి పని చేస్తే ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. నగరంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేశామని.. ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ఎవరు ముందుకొచ్చినా వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించే చొరవ కూడా తీసుకుంటామన్నారు. ఇక్కడ ఉద్యోగాలు సాధించిన వారు నిరుత్సాహ పడవద్దని.. భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు. ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి ఎదగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

ప్రజాభూమి



శనివారం 27 డిసెంబర్ 2025

# మమ్మల్ని చంపేస్తారా... టైలింగ్ పాండ్ పనులు నిలబెడతారా!!

## కేకే కొట్టాల గ్రామస్తుల సమస్యలను పరిష్కరించండి -ఆర్డీఓ కు వినతి పత్రం అందజేస్తున్న కేకే కొట్టాల గ్రామస్తులు

ప్రజాభూమి, పులివెందుల



యురేనియం టైలింగ్ పాండ్ ఎత్తు పెంచుతున్నార ని దానివల్ల కేకే కొట్టాల గ్రామస్తుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గ్రామానికి న్యాయం చేయాలని కేకే కొట్టాల గ్రామస్తులు ఆర్డీవో చిన్నయ్య ను కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకొని వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ యురేని యం వ్యర్థాలు భూమిలో కలిసిపోయి బోర్లలో ఉన్న నీటిలో కలుషితమై అనేక రోగాలు సంభవిస్తున్నా యని గత 8 సంవత్సరాలుగా ఎన్నో మార్లు ధర్నాలు చేపట్టిన ఇంతవరకు ఫలితం లేకుండా పోయిందన్నారు. యురేనియం సంస్థ అధికారులు స్పందించకపోవడంతో డిసెంబర్ 9వ తేదీ ధర్నా చేపట్టి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతిపత్రం కూడా అందజేశామన్నారు. మా బాధలను అర్థం చేసుకున్న కలెక్టర్ టైలింగ్ పాండ్ మరమ్మత్తులు చేపట్టాలని, ఎత్తు పెంచకూడదని యురేనియం సంస్థ అధికారులను ఆదేశించారు యురేనియం సంస్థ దేశ భద్రతకు సంబంధించిన సంస్థ అని అలాంటి సంస్థ పనులు అడ్డుకోవడం సబబు కాదని, టైలింగ్ పాండ్ ఎత్తు పెంచకుండా తాము ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ హామీతో ఆనాడు సమ్మె విరమించుకున్నామని,అయితే మరమ్మత్తుల పేరుతో యురేనియం, కాంట్రాక్టర్లు టైలింగ్ పాండ్ ఎత్తు పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ఆర్డీఓ ను కోరినట్లు గ్రామస్తులు తెలిపారు ఇందుకు స్పందించి న ఆర్డీవో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కేకే కొట్టాల గ్రామస్తులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# మీనాక్షి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

ప్రజాభూమి, వేంపల్లె





స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామ ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ధనుర్మాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూల విరాట్ అమ్మవారిని మీనాక్షి దేవిగా, ఉత్సవ విగ్రహ అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి దర్శనం కల్పించామని తెలిపారు. ఆలయంలో సూర్యోదయానికి ముందు ఏకా వర్తి, ద్వితీయా వర్తి,తృతీయా వర్తి, పంచా వర్తి, నక్షత్ర, రథ, కుంభ హారతు లతో పాటు మహా మంగళ హారతి వేద మంత్రోచ్చారణతో నిర్వహించామన్నారు. ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు లలితా సహస్ర నామాలు, వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు. ధనుర్మాసం పూజలు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై దృష్టి సారించండి

## డీఎస్పీ మురళి నాయక్



ప్రజాభూమి,పులివెందుల

అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని డి. ఎస్. పి మురళి నాయక్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవా రం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పులివెందుల సబ్ డివిజనల్ అధికారి మురళి నాయక్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు మరియు ఎస్ఐల తోటి సమీక్ష సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 లో నమోదైన పలు రకాల కేసుల గురించి చర్చించా రు.ఇందులో భాగంగా 2025 సంవత్సరములో సబ్ డివిజన్ పరిధిలో 90 దొంగతనాలు నమోదు కాగా వాటిలో మొత్తం ప్రాపర్టీ 59,13,380 /- రూపాయలు దొంగతనం కాగా వాటిలో 57 కేసులలో ముద్దాయిలను కనుగొని వారి ద్వారా 36,64,350/- రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇందులో 60 శాతం చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేశామన్నారు.అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న 33 కేసులలో ముద్దాయి లను కనుగొనటానికి పులివెందుల ట్రాఫిక్ సిఐ హాజీవల్లి ఆధ్వర్యంలో సిబ్బంది వేణుగోపాలరెడ్డి , రామ్ రమేష్,శివ,సు బ్రమణ్యం ల తోటి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆదేవిధముగా దొంగతనం కేసులకు సంబందించి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగం గా సబ్ డివిజన్ పరిధిలో కనంపల్లె,అద్దాలమర్రి పార్నపల్లె ల వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇతర జిల్లాల నుంచి పులివెందులకు రాకపోకలు సాగించే వారిపై 24 గంటలు నిఘా ఉంచి వాహనాలను చెక్ చేయటం జరుగుతుంద న్నారు.అదేవిధముగా పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయో వాటిని గుర్తించి,ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించుకొని రోడ్డు ప్రమాదాలను తగ్గించటానికి నివారణ చర్యలు తీసుకోవటంతో పాటు అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిగా ఉంచామని ఆయన తెలిపారు.

# ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు

ప్రజాభూమి,పులివెందుల



దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని సచివాలయ శానిటరీ సెక్రటరీలు దుకాణ యజమానులను హెచ్చరించా రు. శుక్రవా ం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక పార్నపల్లి బస్టాండ్, తదితర ప్రాంతాలలో కిరాణా షాపులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను,ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడినా, అమ్మినా అంగళ్ల యొక్క లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా -శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం నాయకులు

ప్రజాభూమి పులివెందుల



నిబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సీనియర్ నాయకులు యార్వ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాల యంలో ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని, ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు తెలుసుకుం టూ వారి కష్టాలలో ఒకడిగా ఉంటూ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి రచనేని ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు సోపాల వీరా, అంకాలమ్మ ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, బలిజ సంఘంనాయకులు కడియాల లక్ష్మీనారా యణ, కొంగనపల్లె మురళీ, కొండర్రావు, ఐటీఐ సాయి,సర్వేశ్వరుడు, శేఖర్, సాగర్, సురేంద్ర, పెద్ద వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో మందుబాబులకు బంపర్ ఆఫర్

## ఫుల్ బాటిల్ కు 20 రూపాయలు తగ్గింపు

ప్రజాభూమి,పులివెందుల




పులివెందుల పట్టణంలోని వైన్ షాప్ లలో మందు బాబులకు వైన్ షాప్ ఓనర్లు నూతన సంవత్సరా న్ని పురస్కరించుకొని పురస్కరించుకొని వి ఎస్ ఓ పిఫుల్ బాటిల్ పై 20 రూపాయలు, హాఫ్ బాటల్ మీద పది రూపాయలు,ఎంఆర్పి రేట్ కన్నా తగ్గించి అమ్ముతుండడంతో మందుబాబులకు ముందుగానే జనవరి ఫస్టు వచ్చినంత ఆనందంగా ఉందని వారు అంటున్నారు. ఎమ్మార్పీ ధరల కన్నా 20 రూపాయలు తక్కువకి ఇస్తే ఓనర్లకు ఏ విధంగా గిట్టుకుంటుందని వారు అంటున్నారు. ఎన్నో ఆఫర్లు చూశాం మూడు సబ్బులు కొంటే ఒక సబ్బు ఫ్రీ అని చూసాము, ఒక బ్రష్ ఉంటే ఇంకొక బ్రష్ ఫ్రీ అని చూసాము, టీవీ ఉంటే ఫ్యాన్ ఫ్రీ అని పెట్టే ఆఫర్లు ఎన్నో చూసాము కానీ ఇందుకు భిన్నంగా పులివెందులలో మద్యంపై ఫుల్ బాటిల్ పై 20 రూపాయలు ఆఫర్ ఇవ్వడం ఇదే మొదటిసారి చూస్తున్నామని మందు ప్రియులు అంటున్నారు. మద్యం షాపులు వద్ద ఈ విధంగా ఫ్లెక్సీలు వేసి మద్యం షాప్ ఓనర్లు మద్యం ప్రియులకు బంపర్ ఆఫర్ పెట్టారు. ఈ ఆఫర్లు అధికారులకు తెలిసి పెట్టారా తెలియకుండా పెట్టారా అని వారు అంటున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎంఆర్పి ధర కన్నా ఎక్కువ అమ్మ కూడదు తక్కువ అమ్మకూడదు అనే నిబంధనలు ఉన్నాయని, మీరు ఏ విధంగా తగ్గించి అమ్ముతున్నారో అర్థం కావడంలేదని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ బంపర్ ఆఫర్ పై నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అంటున్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బడుగు రామయ్య భౌతిక కాయానికి నివాళులు



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బడుగు రామయ్య అన్న బడుగు నరసింహులు బౌతిక కాయనికి మంత్రి సోదరులు మండిపల్లి డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి నివాళులర్పించారు.కస్తూరి రాజు గారి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బడుగు రామయ్య సోదరులు బడుగు నరసింహులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా అభిమానిగా వెంటనే నడిచారని కస్తూ రాజు గారి పల్లి గ్రామపంచాయతీ బడుగు నరసింహులు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మంత్రి సోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి అన్నారు. నివాళులర్పించిన వారిలో లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఆరిపుల్లా,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కాంటాక్ట్ రాజు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభుమి బ్యూరో అన్నమయ్య జిల్లా

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై డి శోభ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో సైబర్ నేరాలు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా కిషోర్ బాలికలు బ్యాడ్ టచ్ గుడ్డు టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు అంతే కాకుండా ఏదైనా మగ పిల్లవాళ్ళు ఏడిపిస్తే వెంటనే 100 కానీ పోలీసులు వెంటనే తెలియజేయనున్నారు కష్టపడి చదివితే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె విద్యార్థులకు సూచించారు 9 10 ఇంటర్మీడియట్ తరగతుల్లో సక్రమంగా చదువుపై దృష్టి పెడితే గొప్ప ప్రయోజకులవుతారని ఆమె తెలియజేశారు ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సాప్ నుండి సెల్ ఫోన్లను పూర్తిస్థాయిలో దూరంగా ఉంచాలన్నారు కష్టపడి చదివినప్పుడే పాఠశాలకు తల్లిదండ్రులకు అందరికీ మంచి పేరు వస్తుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్ అధ్యాపకులు నాగయ్య రామ్మోహన్ శివరామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# ఆర్ ప్రసన్నతకు డెమోగా పదో న్నతి

ప్రజాభూమి, కడప సిటీ:



కోరుగుంట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడిప్యూటీ హెచ్. ఈ.ఓ.గా పని చేస్తూ ఉన్న ఆర్. ప్రసన్నలతను ప్రమోషన్ తో ప దోన్నతిపై ప్యూటీ డెమోగా కడ ప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కా ర్యాలయంలో నియమించటం జరిగినది. ఈరోజు ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి జి ల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యా లయములో రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా ఆమెను డెమో భారతి, సంబంధించిన సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువా తో సన్మానించా రు.డెమో సిబ్బంది ఆమెకు గు రుంచి మాట్లాడుతూ ఆర్. ప్రస న్నలత ఇప్పటివరకు చిత్తూరు జిల్లాలోని వాయలపాడు సి. హెచ్.ఎన్.సి,మహాల్ పి హెచ్ సి,గవర్నమెంట్ మెడికల్ కాలే జ్ కడపలోని ఎస్.పి.ఎం.విభా గములో పనిచేయడం జరిగిం ది,కోరుగుంటపల్లి యూ పి హె చ్ సిల నందు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా ఆయా ప్రాంతాల ప్రజలకు విశేషమైన ఆమె సేవలందించారు అని కో నియాడారు.ఈ సందర్భంగా ఆ ర్ ప్రసన్నలత కడపజిల్లా డిఎం హెచ్ ఓ కార్యాలయ డెమో సి బ్బంది పలికిన ఘన స్వాగతా నికి కృతజ్ఞత తెలియ పరిచా రు.

# చౌడేశ్వరి ఆలయంలో విశేష పూజలు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు సమీ పాన కొలువై ఉన్న శ్రీ చౌడమ్మ ఆలయంలో అమ్మ వారికి భక్తి శ్రద్ధలతో పూజ లు నిర్వహించారు. శుక్ర వారం పురస్కరించుకొని ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన కుంకు మార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం అమ్మవారు పట్టు వస్త్రాల, గజమాల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు.ఈ సంద ర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు మాట్లా డుతూ ప్రతి శుక్రవారం అమ్మవారికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. ప్రత్యేకించి ధనుర్మాసంలో తెల్లవారుజామున నుండి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మారుమోగాయి. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించి అమ్మవారి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు

## అంధుల ఆశ్రమంలో పండ్లు,స్వీట్లు పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల

దివంగత నేత వంగవీటి మోహన రంగా బడుగు బలహీన పీడిత శ్రామిక వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక వీరనారాయణ అంధుల ఆశ్రమంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన చిత్ర పటం పూలమాల వేసి ఘనముగా నివాళులర్పించారు. అనంతరం వీరనారాయణ అంధుల ఆశ్రమంలో అనాథ మహిళలకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు తెలుసు కుంటూ వారి కష్టాల్లో ఒకడిగా ఎప్పుడు వెన్నంటిన ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్, రాచనేని ఆంజనేయులు, ఆశ్రమ నిర్వాహకులు రామమోహన్ పాల్గొన్నారు.

# టిడిపి అధ్యక్షునికీ ఘన సన్మానం

## - టిడిపి సీనియర్ నేత దేశం సుబ్బారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని, ఆ పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆ మేరకు భూపేష్ ని కలిసి శాలువ కప్పి, అధ్యక్ష పదవిపై శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డి అధ్యక్షతన గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామని, టిడిపి విజయ ఢంకా మోగిస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమమే దిశగా కూటమి పాలన కొనసాగుతుందని వెల్లడించారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

## - నివాళులర్పించిన జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

దివంగత రాజకీయ నాయకుడు వంగవీటి మెహన్ రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలో జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ రంగా 1988 డిసెంబర్ 26న విజయవాడ లో నిరాహార దీక్ష చేస్తుండగా హత్య కు గురి కావడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి మోహన్ రంగా అని దాసరి రవిశంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో రమణ, చెన్నకృష్ణా రెడ్డి, నారాయణ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

శనివారం 27 డిసెంబర్ 2025


## క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

### -సంవత్సరాలుగా ఆరూరు దంపతుల ఆదరణ



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలంలోని ఆరూరు ఎంపీటీసీ భార్గవి, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి గిరిబాబు నాయుడు దంపతులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం రాత్రి స్థానిక పెద్ద హరిజనవాడ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో ఆరూరు దంపతులు పాల్గొన్నారు. గ్రామంలోని పెద్ద హరిజన వాడ కుటుంబాలకు ఇరవై వేలు రూపాయలు విలువైన దుస్తులు,పండ్లను పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజే శారు. 9 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా పెద్ద హరిజనవా డలోని ప్రతి కుటుంబానికి క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం అన్ని కుటుంబాలకు దుస్తులు,పండ్లతో పాటు పదివేల రూపాయల విలువైన డిజిటల్ మైక్ సెట్ ను ప్రార్థనా మందిరానికి అందజేశారు. దయార్థ హృదయుడైన యేసుక్రీస్తు కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించిన వారు ఈ ప్రాంతం ప్రజలు, రైతులు, అధికారులు, మిత్రులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీర్ బాల్ దివస్



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వీర్ బాల్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధైర్యం,దేశ భక్తి, నైతిక విలువులుపై విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా సాహెబ్ జూదాల జోర్వారా సింగ్, పతే సింగ్ ల వీరత్వాన్ని, త్యాగంను స్మరించుకుంటూ విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు.అలాగే వీర్ బాల్ చారిత్రకత గురించి, దేశ చరిత్రలో బాల వీరులు చూపిన ధైర్యం, త్యాగం నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు.విద్యార్థులు.జాతీయ ఐఖ్యత,నైతిక విలువలుపై గౌరవం పెంచుకోవాలని సూచించారు.అనంతరం క్విజ్, బృంద చర్చ, ర్యాలీ నిర్వహించారు. దీంతో విద్యార్థుల్లో చారిత్ర పరిజ్ఞానం, వాదన పటిమ, దేశ భక్తి, త్యాగం, ధైర్యం వంటి అంశాలు పై విమర్శనాత్మక విమర్శ, భావ వ్యక్తీకరణకు అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ రాజు, ఎన్ సిసి ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి,అధ్యాపకులు రేవతి, గిరీష్ కుమార్,ఇందిర ప్రియదర్శిని,లాల్ బాషా కుమారి ఎన్ సి సి కేడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠం సందర్శించిన సినీ నటుడు సుమన్



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట సమీపంలోని శ్రీ శక్తి పీఠాన్ని ప్రముఖ సినీ నటుడు సుమన్ శుక్రవారం సందర్శించారు. పీఠానికి విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు సాగర స్వాగతం పలికి శ్రీ శక్తి పీఠం విశిష్టతను వివరించారు. ఈ నేపథ్యంలోనే పీఠం ఆవరణలో గల శ్రీ మరకత శక్తి కాళీదేవి అమ్మ వారికి, శ్రీ శ్వేత వారాహి దేవి లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటి శివలింగానికి అభిషేకాన్ని నిర్వహించి ముడుపులు కట్టి మొక్కలు తీర్చారు. అనంతరం శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర నంద భారతి మహాస్వామి, శ్రీ శక్తి పీఠాధీస్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామిని నుంచి ఆశీర్వాదాలు పొందారు. అమ్మవారి కండువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం కార్యదర్శి శ్రీకాంత్, ప్రతినిధులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతుల మోటార్ల దొంగతనాలు



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ముట్టెంబాక పంచాయతీలో వ్యవసాయ రైతుల మోటార్లను ప్రతి రోజు రాత్రులు దొంగతనాలు చేస్తూ.. ఉచిత సొమ్ముకు అలవాటు పడిన దొంగలు వాటిని తీసుకువెళ్లి ఎక్కువగా కోట క్రాస్ రోడ్ లో ఉన్నటువంటి మోటర్ మెకానిక్ షాపులలో విక్రయించి రుణాన్ని సొమ్ము చేసుకుంటూ ఉన్నారని రైతులు ఆందోళన చెందుతూ చెబుతున్నారు. వాకాడు మండలంలో జీవనాధారం కోసం రైతులు పొలాలలో ఎటువంటి సెక్యూరిటీ లేకుండా మోటార్లను నమ్మకాలతో వ్యవసాయం చేస్తూ ఉంటారు. వాకాడు మండలంలో కొంత మంది యువత గ్రామాలలో అదే పనిగా ఉచిత సొమ్ముకు అలవాటు పడి వ్యవసాయ మోటార్లను దొంగతనం చేస్తూ పట్టుబడ్డ అనేక మంది నిందితులు కూడా ఉన్నారు. వాకాడు మండలంలో జరుగుతున్న వ్యవసాయ మోటార్ల దొంగతనాలను రైతులు వాకాడు పోలీస్ స్టేషన్ లో అనేకమార్లు కంప్లైంట్ చేయగా ఈరోజు కోట క్రాస్ రోడ్ లో ఒక ఆటోలో దొంగ మోటార్లను, విక్రయిస్తుండగా.. పోలీసులు గుర్తించి ఆటోను, మోటార్లను, బాధితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లో విచారణ చేస్తున్నారు. రాత్రి వేళల్లో అది పనిగా కొంత మంది యువకులు దొంగతనాల కోసం పొలాలలో సంచరిస్తూ ఉంటున్నారని పట్టుబడ్డ వ్యక్తులను మరొకసారి తప్పు చేయకుండా కఠినమైన శిక్షలకు పోలీసులు వారిని శిక్షించాలని వ్యవసాయ రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో స్థానిక పోలీసులు సంచరిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు...

## భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి దినోత్సవ సభ

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం నందు భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి దినోత్సవ ఆవిర్భవ ముగింపు సందర్భంగా వెంకటగిరి లోని భ్రమరాంబ థియేటర్ సెంటర్ నందు ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ అరవ.సాయికుమార్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.నరసింహులు చేతుల మీదుగా..సిపిఐ జెండా ఎగరవేయబడినది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జాన్, సిపిఐ టౌన్ సెక్రటరీ డి.శివ ఏఐవైఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



# గూడూరు ప్రజలకు అండగా ఉంటా..గూడూరును జిల్లా చేసుకుందాం

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కనుమూరు.హరిశ్చంద్ర రెడ్డి
- సూపర్‌సిక్స్ సూపర్ హిట్
- 18 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చము • గూడూరు జిల్లా కేంద్రం అవ్వాలి.. అవుతుంది.
- గత వైసీపీ ప్రభుత్వం 26 జిల్లాల విభజన ప్రక్రియను అస్తవ్యస్తం చేసింది
- సర్వేపల్లిని నెల్లూరులో కలిపారు
- గూడూరును తిరుపతిలో కలిపి ద్రోహం చేశారు
- ఇప్పుడు కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపారు
- సోదరులు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజల పక్షం
- గూడూరును జిల్లా కేంద్రంగా లేదా గూడూరును నెల్లూరులో కలిపేందుకు
- ఎమ్మెల్యే కృషి అమోఘం • గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు • గూడూరు కోసం జేఏసీ చేస్తున్న దీక్షలకు మద్దత్తు ఇస్తున్నా
- కొంత మంది సీపీఎం నాయుకులు దీక్షలో విబేధాలు తెస్తున్నారు: నాయుకులు ఖండించాలి • సియం చంద్రబాబు, లోకేష్‌పై విమర్శలు చేయడం ఇది మంచి పద్ధతి కాదు • గూడూరు కోసం ఏమి చేయని వారు ఇప్పుడు ప్రత్యేక్షం అయ్యి మా నేతలపై విమర్శలు చేస్తే సహించం • సజ్జల, పెద్దిరెడ్డి ఆదేశాలు మేరకు నాడు బైక్ ర్యాలీ చేశా • నమ్మక ద్రోహం చేశారు. వైసీపీకి రాజీనామా చేశా
- టీడీపీలో చేరా.. ఎమ్మెల్యే పాశిం గెలుపు కొరకు కృషి చేశా
- నల్లప రెడ్డి ప్రసన్న మీకు ఇప్పుడు గూడూరు గుర్తుకు వచ్చిందా
- మీ సేవలు వద్దు..మాకు ఎమ్మెల్యే పాశిం ఉన్నారు
- గూడూరు ప్రజల కల ఎమ్మెల్యే నెరవేర్చుతారు : హరిశ్చంద్ర రెడ్డి

ప్రజాభూమి ఆర్సీ ఇంచార్జి – గూడూరు

గత ప్రభుత్వం తొందర పాటు తనంలో విభజన చేపట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి విమర్శించారు. గత నాయకుల ఒత్తిళ్లతో అధికారులు ప్రజాభిప్రాయం మేరకు పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికే జీఎంవోను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. గూడూరు ప్రజల సమస్యలు, టీడీపీ పాలన గురుంచి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తో సన్నిహితం, గత వైసీపీ ప్రభుత్వం లో ఎదుర్కొన్న పరిస్థితులు పంచుకొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలోనే గూడూరు ప్రజలు దగ పడ్డారుని తెలిపారు. ఆనాడు గూడూరును తిరుపతి జిల్లాలో కలిపితే తాను వైసీపీ అది నాయుకులను ప్రశ్నిస్తేవారు. గూడూరును తిరిగి మరలానెల్లూరు జిల్లాలో కలుపుతామని చెప్పి మాట చెప్పి మోసం చేశారు. వైసీపీ సజ్జల, పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ చేపట్టాను, పాలాభిషేకాలు చేసాం. ఇది నా జీవితంలో చేసిన పెద్ద తప్పు అందుకే నాడు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి 2024 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరి మా మిత్రుడు పాశిం సునీల్ కుమార్ గెలుపు కోసం శ్రమించి గెలిపిచుకున్నామని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో సాగిన కూటమి ప్రభుత్వం 18 నెలల పాలన ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలుకాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ గా సియం చంద్రబాబు అమలు చేశారని చెప్పారు. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థమిచ్చాం, మా సంక్షేమానికి సాటి లేదు..అభివృద్ధికి అడ్డులేదు అన్నారు

64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం, అన్నదాతల ఖాతాల్లో 3,173 కోట్లు జమ, 2,684 కోట్లతో 2 కోట్ల రాయితీ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఈ నెలాఖరుకు 16,347 టీచర్ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం, ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు 10 వేలు, అర్చకుల వేతనాలు రూ.15 వేలకు పెంచాం, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు చేశాం, గీత కార్మికులకు మద్యం షాపులు, బార్లు, మత్స్యకారులకు రూ.259 కోట్ల సాయం, చేనేతకు అండగా ఉచిత కరెంటు, ఇమామ్‌లకు రూ.10 వేలు.. మౌజన్లకు 5 వేలు అందించి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని తెలిపారు.



**గూడూరును జిల్లా చేయండి – హరిశ్చంద్ర రెడ్డి** : గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబులను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి కోరారు. గూడూరును అనుకోని ఉన్న సూళ్లూరుపేట, వేంకటగిరి, సర్వేపల్లి నియోజక వర్గాలను కలుపుకొని గూడూరును జిల్లా చేయాలి, ఇక్కడ మంచి వనరులు ఉన్నాయి. మైకా, క్వార్జ్, సిలిక, ఇసుక, నిమ్మ, ఆక్వా అన్ని ఉన్నాయి. కృష్ణపట్నం పోర్ట్, శ్రీసిటీ, శ్రీహరి కోట, పులి కాట్, సముద్ర తీరం, ఆధ్యాత్మిక కేంద్రాలు అన్ని ఉన్నాయి. గూడూరును జిల్లా చేస్తే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. జిల్లా కలెక్టర్, ఎస్ పి కార్యాలయం అన్ని ప్రభుత్వ శాఖలు గూడూరుకు వస్తాయి. ప్రజలు, యువత అభివృద్ధి చెందుతారని అందువలన గూడూరును జిల్లా చేయాలనీ ఆయన కోరారు.

**గూడూరు కోసం ఉద్యమిస్తున్న జేఏసీ కి మద్దత్తు – హరిశ్చంద్ర రెడ్డి**

గూడూరును జిల్లా కేంద్రం చేయాలనీ లేక గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలపాలని గూడూరు జేఏసీ చేస్తున్న ఉద్యమానికి తాను ఎప్పుడు అండగా మద్దత్తు ఇస్తానని కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి తెలిపారు. కానీ ఉద్యమంలో ఈ ప్రాంతానికి చెందని కొంత మంది సిపిఐ నాయుకులు దీక్షలో కూర్చుని మా అధి నాయుకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ల పై అసభ్య పదజాలంతో మాట్లాడం భావ్యం కాదు, ఎవరండీ అసలు మీరు మా గూడూరు ప్రజలు వరదలు, కరోనా సమయంలో ఇబ్బంది పడుతుంటే మీరు బియ్యం, సరుకులు ఇచ్చారా.. డబ్బులు ఇచ్చారా..ఏ చిన్న సాయం చేసారా..ఇప్పుడు గూడూరులో ప్రత్యక్షం అయ్యి మా నాయకుల పై విమర్శలు చేస్తే బాగుండదు..స్టూడెంట్ నాయుకులు మీరు దగ్గర ఉండి ఇలా మాట్లాడించడం పద్ధతి కాదు అన్నారు. మనం చేసే ఉద్యమం స్ఫూర్తితో నడవాలని ఆయన సూచనలు చేశారు.

**ప్రసన్న మీకు ఇప్పుడు గూడూరు గుర్తుకు వచ్చిందా..**

మాజీ మంత్రి, కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మీకు ఇప్పుడు గూడూరు గుర్తుకు వచ్చిందా..మీ పెద్ద నాన్న చంద్రశేఖర్ రెడ్డి, మీ తండ్రి శ్రీనివాసులు రెడ్డిలు అంటే మాకు వారు చేసిన అభివృద్ధి, సేవలు గూడూరు ప్రజలు ఎన్నటికీ మరువరు, కానీ మీరు వైసీపీలో ఉండి నాడు గూడూరును అన్యాయంగా తిరుపతిలో కలిపితే మీరు ఒక్క మాట అడగలేదు, ఇప్పుడు గూడూరులో దీక్షలు చేస్తాం, ధర్నాలు చేస్తాము అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మీ సేవలు మాకు వద్దు మా..సోదరులు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఉన్నారు. ఆయన గూడూరును కాపాడుకుంటారు. ఆయన న్యాయకత్వంలో గూడూరు జిల్లా అవుతుంది. లేదా నెల్లూరు జిల్లా లో కలుస్తుందన్నారు.

**సోదర సునీల్ క్షణిక ఆవేశం వద్దు** : మా ప్రియ మిత్రులు, సోదరులు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మీరు ఇటీవల జరిగిన ఓ సభలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలపకపోతె రాజకీయాలకు దూరం అవుతానని చెప్పారు. అది తప్పు సోదర మీరు ఎమ్మెల్యేగా కొనసాగాలి రాజకీయాల్లో ఉండాలి..మీరు అనుకుంటే గూడూరు ప్రజలకు న్యాయం జరుగుతుంది. మీరు మొదటి నుండి గూడూరు ప్రజల పక్షం ఉండి పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడారు..సియం, మంత్రి లోకేష్ లతో మాట్లాడారు. మీ గళం వినిపించారు. మీరు కోరుకున్నట్లు గూడూరు జిల్లా అవుతుంది. లేదా నెల్లూరులో కలస్తుంది. మీ వెంట మేము, గూడూరు ప్రజలు ఉన్నారు. అంతే కానీ క్షణిక ఆవేశంలో తొందరా పాటు నిర్ణయాలు వద్దు మిత్రమా అని ఎమ్మెల్యేకి సూచనలు చేశారు...

# బెంగళూరుకు వెళ్లాలంటే యాతనే.. నగరి మీదుగా వెళ్లేది ఒక్కటే బస్సు

- సత్యవేడు డిపో నుంచి నగరికి వస్తుండటంతో సీట్లు ఖాళీ ఉండవు
- ముందస్తుగా సీట్లు బుక్ చేసుకోవాలి
- అందరూ ఇలా చేసుకోలేకపోవడంతో తప్పని అగచాట్లు
- రాత్రిళ్లు బెంగళూరు నుంచి నగరికి రావాలంటే నరకయాతనే
- బస్సు సర్వీసులు పెంచాలంటున్న ప్రయాణీకులు




ప్రజాభూమిప్రతినిధి – నగరి

నగరి నుంచి బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులకు ఉన్నది ఒక్కటే ఆర్టీసీ బస్సు. అది కూడా సత్యవేడు డిపో నుంచి ప్రారంభమై నగరి మీదుగా బెంగళూరు వెళుతుంది. అక్కడి నుంచి బస్సు నగరికి వచ్చేలోపే ప్రయాణీకులతో నిండిపోతుంది. దీంతో నగరి నుంచి బెంగళూరుకు వెళ్లాల్సిన వారికి తిప్పలు తప్పడం లేదు. ముందస్తుగా బుక్‌చేసుకుంటే సీట్లు ఉంటుందని కండెక్టర్లు చెబుతున్నా గ్రామాల నుంచి వచ్చే పలువురు ఆ దిశగా అడుగులు వేయలేకపోతున్నారు. బెంగళూరుకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వేత్తలు, కుమార్తెల వద్దకు వెళ్లదలచిన తల్లిదండ్రులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. వీరిలో బుకింగ్ విజ్ఞానం ఉన్నవారు ముందస్తుగా సీట్లు బుక్‌చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లే పలువురికి ఆ వివరాలు తెలయక పోవడంతో సీట్లులేని బస్సులో తోసుకుంటూ లోపలకు వెళ్లి సీట్లులేక నిలబడే ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో నగరి నుంచి ఆర్టీసీ బస్సులో బెంగళూరుకు వెళ్లాలంటే ప్రయాణీకులు బెంబేలెత్తిపోతున్నారు.

**రాత్రిపూట బెంగళూరు నుంచి రావాలంటే నరకమే**

తిరుగు ప్రయాణంలో రాత్రిపూట బెంగళూరులో నుంచి బయలుదేరి నగరికి చేరుకునే ప్రత్యక్ష సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పుత్తూరుకు మాత్రమే సర్వీసులు ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆ బస్సుల్లో పుత్తూరుకు రావాలంటే రాత్రి 3 గంటలకు రావాల్సిందే. అక్కడి నుంచి నగరికి 4.30 గంటల వరకు బస్సులు ఉండవు. దీంతో ప్రయాణీకులకు రోడ్డుపైనే ప్రత్యక్ష నరకం కనిపిస్తోందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**పుత్తూరు నుంచి 14, నగరి నుంచి 1**

పుత్తూరు నుంచి బెంగళూరు వెళ్లడానికి ఏపీఎస్సార్టీసీ వారు ఒక అల్ట్రా ఎక్స్‌ప్రెస్, ఐదు ఎక్స్‌ప్రెస్‌లు నడుపుతుంటే కర్టాటక ఆర్టీసీ వారు ఏడు బస్సులు నడుపుతున్నారు. ఇదిగాక సత్యవేడు నుంచి బెంగళూరుకు వెళ్లే బస్సు సర్వీసు ఒకటి పుత్తూరు మీదుగానే వెళుతుంది. నగరి నుంచి బెంగళూరు వెళ్లడానికి సత్యవేడు నుంచి వచ్చే బస్సు మినహా మరో బస్సు లేదు. దీంతో ఇక్కడి నుంచి వెళ్లే ప్రయాణీకులకు అవస్థలు తప్పడం లేదు. పుత్తూరు వరకు నడుస్తున్న సర్వీసులలో కొన్నింటినైనా నగరికిపొడిగించాలని రవాణా శాఖ ను కోరుతున్నారు. రోజువారీ ప్రయాణికుల సంఖ్య దష్ట్యా ఈ సమస్యను పరిష్కరించటం అత్యవ సరమని, బస్సు సర్వీసులుపెంచితే పలువురికి ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

**బెంగళూరుకు బస్సు సర్వీసులు పెంచాలి**

బెంగుళూరుకు బస్సులో వెళ్లిరావాలంటే పలు సమస్యలు ఎదురౌతోంది. రాత్రిళ్లు బెంగళూరు నుంచి నగరికి రావాలంటే డైరెక్ట్ బస్సు లేదు. పుత్తూరు వరకే బస్సు పరిమితమౌతోంది. రాత్రి 3 గంటలకు బస్సు పుత్తూరుకు వస్తే 4.30 వరకు మరో బస్సు కోసం వేచిఉండాల్సిన పరిస్థితి ఉంది. పుత్తూరు బెంగళూరు, బెంగళూరు పుత్తూరు బస్సుల్లో మరో సర్వీసును నగరి మీదుగా నడిపితే ఎందరికో ఉపయోగపడుతుంది.

**–ఎ.దీవక్, న్యాయవాది, యూత్ లయన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, నగరి**

## చిట్టమూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వేడుకలు నిర్వహించి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పార్టీలకతీతంగా ఆయా గ్రామాల్లో కేక్ కట్ చేసి, పంచిపెట్టిన స్థానిక నాయకులు క్రైస్తవులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేసి వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మండలంలోని ఈశ్వరవాకలో చిట్టమూరు పీఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, మన్నెమాలలో వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లశిరి మంజులమ్మ, చిట్టమూరులో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి పఠాన్ బషీర్ ఖాన్, కొగిలిలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ రషీద్, పెళ్లకూరులో మండల యూనిట్ ఇంచార్జ మనోజ్ రెడ్డి, గుణపాడులో కేతిరెడ్డి మోహన్ రెడ్డి, ఎల్లసిరిలోని 5 చర్చిల్లో బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామయ్య ఆచారిల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. పాస్టర్ లకు, సంఘ సభ్యులులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో చర్చిలను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు అలరించాయి. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యేసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో చర్చిలు మారుమోగాయి. కార్యక్రమంలో టిడిపి మండల రైతు కార్యదర్శి దువ్వూరు సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వల్లం: వెంకటరమణయ్య, ఎస్సీ నాయకులు పామల సురేష్, వెంకటేష్, బాబు,మణి, ఆయా చర్చిల పాస్టర్లు, క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

### శ్రీతాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

శ్రీవెంకటేశ్వర స్వామి చెల్లలైన శ్రీతాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం దర్శించుకున్నారు. హోం మంత్రి అనిత ఆలయం వద్దకు చేరుకోగానే శ్రీతాతయ్య గుంట ఆలయ



చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభముతో ఘన స్వాగతం పలికారు. హోం మంత్రితో పాటు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనపాక లక్ష్మి, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లకు చైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ లు అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి చైర్మన్ మహేష్ యాదవ్ చేతుల మీదుగా అమ్మవారి శాలువులతో ఘనంగా సత్కరించి పసుపు, కుంకుమ జాకెట్లను అందజేశారు. అమ్మవారి ఆలయం యొక్క ప్రాసస్త్యాన్ని చైర్మన్ వారికి వివరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ..శ్రీతాతయ్య గుంట ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు...

ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 9

శనివారం 27 డిసెంబర్ 2025

# గూడూరు గోడు వినరా..

- నెల్లూరు వద్దు..తిరుపతి వద్దు.. గూడూరును జిల్లా చేయండి
- మెగా ఫాన్స్ అసోసియేషన్ సభ్యుల డిమాండ్
- 20వ రోజుకు చేరిన జేపీసీ దీక్షలునినికాంగ్రెస్ పార్టీ మద్దతు





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

గూడూరు ప్రజల గోడును పట్టించుకోరా..అంటూ నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం గూడూరు జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో మెగా ఫాన్స్ అసోసియేషన్ సభ్యులు కూర్చున్నారు. జేపీసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ.దశరథ రామిరెడ్డి దీక్షల్లో కూర్చున్న వారికీ నల్ల కండువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలకులు స్పందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. 20వ రోజు దీక్షల్లో కూర్చున్న మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుల సేవలను ప్రశంశించారు. మెగా ఫాన్స్ అసోసియేషన్ సభ్యులు మహేష్, ఉప్పు.సాయి కిరణ్ మాట్లాడుతూ..30 కిలో మీటర్ల దూరంలో ఉన్న నెల్లూరు నుండి వేరు చేసి తిరుపతిలో కలపడం దారుణమన్నారు. ప్రజలు పడుతున్న సమస్యలను తెలుసుకుని నెల్లూరులో కలిపేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ..గూడూరు, సుళ్లూరుపేట, వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాలను కలిపి గూడూరు జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు యూ.రామకృష్ణారావు మాట్లాడుతూ..అన్ని పార్టీల నాయకులు తమ తమ జెండాలను పక్కన పెట్టి గూడూరు జెండాను చేతబూని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు క్రాంతి కుమార్, గోపాలయ్య విప్లవ గీతాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జేపీసీ సెంట్రల్ కమిటీ కో – కన్వీనర్ సీహెచ్. ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జమాలుల్లా, ట్రెజరర్ నిరంజన్ రెడ్డి, శంకర్ రెడ్డి, యూనిట్ కన్వీనర్లు శశి కుమార్, సీవీఆర్.కుమార్, భాస్కర్ గౌడ్, సుభాన్, దుష్యంత్, వసంత్ నినాగార్జున, సుబ్రమణ్యం, రహంతుల్లా, సాగర్, షఫీ, మస్తాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమయ్య, నాయకుల ఫయాజ్, ఇబ్రహీం, గౌస్, కార్మిక నాయకులు వెంకటయ్య, సునీల్, తదితరులు పాల్గొన్నారు...

# వెనుకబడ్డ వెంకటగిరికి సీఎం అభివృద్ధి భరోసా

### సీఎం చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ - సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్

సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని రేణిగుంట విమానాశ్రయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెనుకబాటు, నిరుద్యోగం, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలు వెంకటగిరి అభివృద్ధికి అడ్డంకిగా మారాయని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీటి సరఫరా, సాగునీటి వసతులు, వైద్య, విద్యా రంగాల్లో సమగ్ర అభివృద్ధి అవసరమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోని సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు అవసరమని కోరారు.నినిసమస్యలపై సమగ్ర వివరాలునినినియోజకవర్గంలో అనేక గ్రామాలు ఇప్పటికీ సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు, శిక్షణ



కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.నిని సీఎంచంద్రబాబు హామీని నిఎమ్మెల్యే విజ్ఞప్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరిని కూడా అన్ని విధాలా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.నినిఅభివృద్ధిపై ఆశలునినివెంకటగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంకటగిరి ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేసిన ప్రయత్నాలు నియోజకవర్గ అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ హామీలు కార్యరూపం దాల్చితే వెంకటగిరి అభివృద్ధి పథంలో ముందడుగు వేయనుందన్న విశ్వాసం స్థానికుల్లో నెలకొంది...

# బయట కొడియంబేడు వద్ద అరుణానదిలో అనధికార ఇసుక త్రవ్వకాలు

### అధికారులు, రాజకీయ నేతల కనుసన్నల్లో అక్రమ ఇసుక తరలింపు - ఇసుక రవాణా ట్రాక్టర్లకు డూప్లికేట్ బిల్లులు

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం బయటకొడియంబేడు రెవెన్యూ సర్వేనెంబర్ 105 లో అరుణా నది పరివాహక ప్రాంతం ఉంది. ఇందులో ప్రకృతి సంపద ఇసుక భారీగా ఉండడంతో ఇసుకాసురులు అధికారుల కనుసన్నల్లో అక్రమ తరలింపుకు శ్రీకారం చుట్టారు. ఇసుకాసురులు అరుణానదిలో ఉన్న బోరు బావుల చుట్టూ సుమారు 20 అడుగుల లోతు హిటాచి యంత్రాలతో ఇసుకను తోడేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని సమీప బయటకొడియంబేడు పంచాయతీ అయ్యప్ప నాయుడు కండిగకు చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ఉన్న బోర్లు సైతం ఎండిపోయే పరిస్థితి దాపురించిందని తెలిపారు. నాగలాపురంలో ఉన్న ఇసుకను అక్రమంగా తమిళనాడుకు తరలించేందుకు సత్యవేడు మండలానికి చెందిన సుమారు 150 ట్రాక్టర్ల యజమానులు,



తమిళనాడుకు చెందిన టిప్పర్ల యజమానులు వ్యాపార నిమిత్తం అధికారులతో కుమ్మక్కై పక్కా వ్యూహంతో ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కొందరేమో వైకాపా నాయకులు ఇసుక అక్రమ తరలింపు పాల్పడుతున్నారని ఆరోపించగా మరికొందరు కూటమి నాయకుల అండదండలతో వైకాపా నేతలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని చర్చించుకుంటున్నారు. ఇసుకసురులకు అధికారులకు రోజుకు లక్షలాది రూపాయలు ముడుపులుగా చేరుతున్నట్లు జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఇసుక పూర్తిగా తమిళనాడుకు టిప్పర్ల ద్వారా తరలించి అక్రమ సంపాదనకు పాల్పడుతున్న ట్రాక్టర్ యజమానులపై, అరుణానదిలోని ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ లోడింగ్ చేస్తున్న ఇసుకాసురులపై చర్యలు తీసుకొని బోరు బావులను రక్షించాలని అరుణానది పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 2వ జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో గూడూరు సింహపురి స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థుల సత్తా

ప్రజాభూమి ప్రతినిధి గూడూరు టౌన్



నెల్లూరు జిల్లా చిల్డ్రన్స్ పార్క్ టైక్వాండో అకాడమీలో నిర్వహించిన 2వ జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో గూడూరు సింహపురి స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొనగా.. గూడూరు నుంచి 14 మంది క్రీడాకారులు పాల్గొని మెడల్స్ సాధించి గూడూరుకు గర్వకారణంగా నిలిచారు. మినీ సబ్ జూనియర్, సబ్ జూనియర్, క్యాడట్ కేటగిరీల్లో పోటీపడిన గూడూరు విద్యార్థులు మొత్తం 9 గోల్డ్, 7 సిల్వర్, 4 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో గూడూరు జట్టు సెకండ్ ప్లేస్ సాధించడం విశేషం.నివిజేతల వివరాలు:– మనోజ్ –ఫైట్, సిల్వర్, పూంసె: బ్రాంజ్ సుదీప్ కృష్ణ – ఫైట్, గోల్డ్, పూంసె: సిల్వర్ నాగ చైతన్య – ఫైట్: గోల్డ్, పూంసె: బ్రాంజ్ సాయి సమంత్ – ఫైట్: సిల్వర్, పూంసె: సిల్వర్ దర్శి లక్ష్మి – ఫైట్: బ్రాంజ్, పూంసె: సిల్వర్నిధృవాంశ్ – పూంసె: గోల్డ్ హిమాన్ష్ – పూంసె: గోల్డ్ సాత్విక్ – పూంసె: గోల్డ్నిజితిన్ – పూంసె: బ్రాంజ్ అధ్వి పూంసె: గోల్డ్ సెంజనా – పూంసె: సిల్వర్ శ్రేయశ్ పాల్ – ఫైట్: సిల్వర్ భువన్ రావు – ఫైట్: గోల్డ్ మూర్తేష్ సాయి సింగ్ – ఫైట్: గోల్డ్, పూంసె: గోల్డ్ విజేతలకు సింహపురి టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.శ్రీనివాసులు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు కోచ్ మాట్లాడుతూ..విద్యార్థుల క్రమశిక్షణ, కఠినమైన సాధన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో గూడూరు విద్యార్థులు మరింత ఉన్నత విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు...



## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన గూడూరు జేపీసీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



గూడూరును జిల్లా చేయండి లేని పక్షంలో నెల్లూరులో కలిపేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జేపీసీ నాయకులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం.రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ..గూడూరు నెల్లూరులోనే ఉండాలనే ఆకాంక్ష తమకూ ఉందన్నారు. ప్రస్తుతానికి మూడు మండలాల పై మాత్రమే గజిట్ వచ్చినందున చర్చ ఆ మండలాల పైనే ఉంటుందన్నారు. తప్పనిసరిగా గూడూరు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గూడూరును నెల్లూరులో కలిపేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు జిల్లా సాధన సమితి సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ.దశరథ రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.జమాలుల్లా, కోశాధికారి నిరంజన్, శంకర్ రెడ్డి, యూనిట్ కన్వీనర్ జి.శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## కార్మికుల పన నిలబడ్డ పార్టీ సీపీఐ

ప్రజాభూమిప్రతినిధి – నగరి



కార్మికుల పన నిలబడ్డ పార్టీ సీపీఐ అని ఆ పార్టీ కార్యదర్శి కోదండయ్య అన్నారు. శుక్రవారం పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్య క్షతన నిర్వహించిన పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయం నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండు ప్రాంగణంలో జెండావిష్కరణ చేశారు. కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా కోదండయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న పేదబడుగు బలహీనవర్గాల కోసము వందసంవత్సరముల క్రితము పార్టీ ఉద్భవించిందన్నారు. ఎన్నో చట్టాలను పార్టీ ప్రజల కోసం చేయించగలిగిందన్నారు. ఆనాటి సాధించుకున్న అనేక హక్కులను బీజేపీ నిర్వీర్యం చేసుకుంటూ శ్రామిక వర్గాలను దోచుకోవడానికి, కార్పొరేట్ వర్గాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ అంశంపై పార్టీ తరపున పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శాతాబ్ధి ఉత్సవాల స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషా, మురళి, సుబ్రమణ్యం, శేఖర్, సతీష్, చెందమార్రై, నగోమి, శ్యామల, వెంకటమ్మ ఎల్లమ్మ, ఏఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ నారావారిపల్లె - అభివృద్ధికి సంబంధించిన పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:




స్వర్ణ నారావారిపల్లె – అభివృద్ధికి సంబంధించిన పనులు కార్యక్రమాలు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్వర్ణ నారావారిపల్లె –అభివృద్ధి కార్యక్రమాల పై ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వర్ణ నారావారి పల్లె – అభివృద్ధిలో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి, నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించిన పనులను సంక్రాతి లోపల త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలిపారు. పకృతి వ్యవసాయం, అనిమల్ హాస్టల్, సబ్ స్టేషన్, రంగంపేట స్కూలు నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు ప్రసాద్ రావు, దశరథరామి రెడ్డి, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, జిల్లా విద్యా శాఖ అధికారి కెవియన్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ లోకనాథం, సంబంధిత జిల్లా అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ పల్లి కొండేశ్వర స్వామిని దర్శించుకున్న కూరపాటి శంకర్ రెడ్డి



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

సత్యవేడు నియోజకవర్గ టీడీపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా నాగలాపురం మండలం సురుటుపల్లి లోనే శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయానికి గురువారం విచ్చేసారు. ఆలయ చైర్మన్ డి.పద్మనాభ రాజు, ఈవో లతా, బోర్డు సభ్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీవినాయకుడు, శ్రీ వాల్మీకేశ్వర స్వామి, శ్రీ సర్వమంగళ దేవి, శ్రీ దాంపత్య దక్షిణామూర్తి, శ్రీ పల్లి కొండేశ్వర స్వామి, శ్రీ ప్రదోష నందీశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశ గురుకుల్ ప్రత్యేక అర్చనలు చేసారు. దర్శనానంతరం నందీశ్వరుని ఎదుట ఆలయ మర్యాదలతో సత్కరించి, అర్చకులు ఆశీర్వచనాలు పలికి దీవించారు. చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, టిడిపి నియోజకవర్గ నాయకులు పలువురు శాలువాలు పూలమాలలతో శంకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడూరు మున్సిపల్ కార్మికుల సమస్యల పై సీఐటీయూ, సీపీఎం డిమాండ్లు




ప్రజాభూమి ప్రతినిధి గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గుడూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సీపీఎం పార్టీలు డిమాండ్ చేశాయి. ముఖ్యంగా 12 ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఖాళీల్లో కార్మికుల నియామకం చేపట్టాలని జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు. 2023 26 నుంచి 2024 జనవరి 11 వరకు సమ్మె సందర్భంగా కార్మికుల పై విధించిన జరిమానాలు, కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.21,000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలని, ప్రమాద బీమా అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని కోరారు. వయో పరిమితి, పని గంటలు, పదోన్నతుల పై స్పష్టమైన విధానాలు తీసుకురావాలని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని సీఐటీయూ, సీపీఎం నాయకులు హెచ్చరించారు...



## తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధిగా ఎంపికైన అబ్దుల్ రహీంకు శుభాకాంక్షలు

### తిరుపతి పార్లమెంట్ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి.ఇశ్రాయేల్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తెలుగు దేశం పార్టీ నూతనంగా ప్రకటించిన తిరుపతి పార్లమెంట్ కమిటీ నందు అధికార ప్రతినిధిగా ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ ఆశీస్సులతో ఎంపికైన ఎం.డి. అబ్దుల్ రహీంను గూడూరులోని తన కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి.ఇశ్రాయేల్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ స్థానిక నాయకులు కలిసి శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇశ్రాయేల్ కుమార్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు ఆశించకుండా నిస్వార్థంగా పార్టీకి సేవలందించారని ఆయన సేవలు గుర్తించి పార్లమెంట్ అధికార ప్రతినిధి పదవికి ఎంపిక చేసిన పార్టీ అధిష్టానానికి మరియు గూడూరు ఎమ్మెల్యే డా.పాశిం.సునీల్ కుమార్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ కుమార్, గూడూరు పట్టణం 28వ వార్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులు మోరా.మురళి, కోవూరు.మురళి, అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

# తిరుపతి జిల్లాలో కలపాలి

### అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరస

ప్రజాభూమిప్రతినిధి – నగరి



నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో అనుపమకూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పోరాట సాదన సమితి నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఆపై మంత్రుల సబ్ కమిటీ విద్యా వైద్య ఆరోగ్యపరంగాను, రవాణ సౌకర్యం పరంగాను మూడు మండలాలను తిరుపతిలో జిల్లాలో కలపాలని ప్రకటించడం జరిగిందన్నారు. ఆ మేరకు తిరుపతి జిల్లాలో మూడు మండలాలను కలపడంలో జాప్యమోతోందని త్వరగా పూర్తిచేయాలని కోరారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్రను కలిసిన మండల పార్టీ అధ్యక్షులు - గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



నెల్లూరు లో నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర కు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పి ఏ సి ఎస్ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య పుష్ప గుచం అందించి మర్యాదపూర్వకంగా కలసారు. అనంతరం మండలం లోని పలు సమస్యలు గురించి చర్చించారు.

# సత్యవేడు లో ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

**- కెవిబి పురంలో టిటిడి కల్యాణ మండపం ఏర్పాటు చేయాలి**
**- సీఎం నారా చంద్రబాబు నాయుడును కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం**

ప్రజాభూమి ప్రతినిధి
నారాయణ వనం



సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు కలుపుతూ రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాలు సత్యవేడులో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం విజ్ఞప్తి చేశారు.శుక్రవారం తిరుపతి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆదిమూలం కలుసుకొని ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.అలాగే పేద ప్రజలు కోసం కేవిబి పురంలో టిటిడి కల్యాణ మండపం నిర్మించాలని ముఖ్యమంత్రిని కోరారు. తన విజ్ఞప్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## గాజుల పెళ్లూరు ఎఫ్ ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రి



తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండలంలోని గాజులపెళ్లూరు గ్రామంలో ఉన్న ఎఫ్ఎస్ పాఠశాలను రెండవ మండల విద్యాధికారి, ఏ.ముని సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన విధానాలను, విద్యార్థుల హాజరు వివరాలను ఆయన పరిశీలించారు. తరగతుల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధన నాణ్యత పై ఉపాధ్యాయులతో చర్చించారు.నిపాఠశాల భవన స్థితిగతులు, తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం, మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా బోధన జరగాలని ఆదేశించారు...

## వేణుగోపాలపురంలో నూతన సంవత్సరానికి శుభారంభం

### సర్పంచ్ రహిళమ్మ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు పెద్దపీ

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రి



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. పంచాయతీ



సర్పంచ్ రహిళమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని కుమార వెంకటాపురం ఆనందతివాడతో పాటు ఎస్టీ కాలనీలో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని వీధి రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించి, పరిసరాలను శుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సర్పంచ్ రహిళమ్మ తెలిపారు. వీధుల్లో చెత్త తొలగింపు, కాలనీల శుభ్రతతో పాటు వీధి లైట్ల నిర్వహణ పై కూడా ప్రత్యేక దృష్టి సారించామని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రహీలమ్మ, రమేష్ నాయుడు, జ్ఞాన శేఖర్, విద్యుత్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం తరపున దాతల సాయంతో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ డి.పద్మనాభ రాజు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఈవో లత సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలకు ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు రథోత్సవం చేపట్టడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# తిరుచానూరులో పెరుగుతున్న మత్తు ఇంజెక్షన్‌ల ముప్పు

### యువత భవిష్యత్తును మింగేస్తున్న డ్రగ్స్ - పునరావాస కేంద్రం అవసరం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా యువకులు, బాలురు మత్తు ఇంజెక్షన్‌లతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. మాత్రలను నీటిలో కలిపి, ఇన్సులిన్ సిరంజీల ద్వారా నరాల్లోకి ఇంజెక్షన్ చేసుకుంటున్న ఘటనలు రోజు రోజుకీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి. పొన్నకాలవ సమీపంలోని సుబ్బారెడ్డి తోపు, గంగమ్మ జాతర జరిగే మర్రిచెట్టు పరిసరాలు, యోగిమల్లవరంలోని శ్మశానం



ప్రాంతం, చెట్ల మధ్యలోని ఒంటరి ప్రదేశాలు మత్తు ఇంజెక్షన్లు, గంజాయి వినియోగానికి అడ్డాలుగా మారుతున్నాయి. పోలీసుల డ్రోన్ కెమెరాల తనిఖీలు పెరగడంతో కొందరు వ్యక్తులు రహస్యంగా రూములు అద్దెకు తీసుకుని అక్కడ మత్తు పదార్థాలు, గంజాయి వినియోగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ట్యాడోలు 100ఎమ్.జి వంటి మాత్రలను దుర్వినియోగం చేస్తూ మత్తు ఇంజెక్షన్లుగా మార్చుకుని వినియోగించడం, గంజాయి అలవాటు పెరగడం వల్ల యువత ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ మత్తు బానిసత్వం కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా..సామాజిక భద్రతకు కూడా పెద్ద ముప్పుగా మారుతోంది. ఈ పరిస్థితి పై తక్షణమే అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మత్తు బానిసల కోసం ప్రత్యేకంగా పునరావాస కేంద్రం రహబిలేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అలాగే సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. యువతను మత్తు దుష్ప్రభావాల నుంచి కాపాడి, సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజం రెండింటిపై ఉందని వారు స్పష్టం చేస్తున్నారు...

## ఆరూరు గ్రామంలో సిమెంట్ రోడ్లు

### ముత్తురాజా ఆధ్వర్యంలో ఆరూరు పంచాయతీ అభివృద్ధి

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



ఆరూరు గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయడం పట్ల గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,గూడూరు నియోజకవర్గం నాయకుడు పాశీశీ సునీల్ కుమార్ సూచనలతో, మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో,గ్రామ పార్టీ అధ్యక్షుడు నెల్లమల్లి ముత్తు రాజా ముందడుగు వేసి ఆరూరు పంచాయతీలో సిమెంట్ రోడ్ల పనులు పూర్తి చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు లేని వీధుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్థులు తెలియజేయగానే, వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టిన ముత్తు రాజా పట్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఆరూరు పంచాయతీని అభివృద్ధి పథంలో ఎన్నడులేని విధంగా రూపుదిద్దడం ఒక్క ముత్తు రాజాకే సాధ్యమని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామంలో పేదలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిలా ఇంటికి వెళ్లి సమస్యలు పరిష్కరించే నాయకుడిగా ఆయనను కొనియాడారు.తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధి కోసం ముందుకువస్తున్న ముత్తు రాజాసేవలు ప్రత్యేకమని ప్రజలు ప్రశంసించారు.అభివృద్ధి పథంలో ఆరూరు సిమెంట్ రోడ్లతో గ్రామ వీధులు కొత్త రూపు దాల్చాయి.పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ,ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ చర్య కీలకమైంది.గ్రామ ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు. భివృద్ధి పథంలో గ్రామాన్ని నిలబెట్టే కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## బత్తులవల్లంలో ఘనంగా కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి- వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి.శంకర్ రెడ్డి పుట్టిన రోజు శుభ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం మేజర్ పంచాయతీ లో టీడీపీ నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం కో - అడినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం నాయకుడు కామిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తదుపరి కార్యక్రమంలో మండల ప్రధాన నాయకుడు కామిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి కంకణబద్ధులై, పార్టీ బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ..పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఏకతాటిపైకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజాసేవ పరమావధిగా ముందుకెళ్తున్న కూరపాటి.శంకర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకలియుగ ఏడుకొండలు శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ..అడుగులు ఆపే అవరోధాలే మీ గెలుపుకు సోపానాలుగా మారి..అలజడి రేపే ఆలోచనలే నిర్దిష్ట గమ్యాన్ని నిర్దేశించాలని..కలతలు పెంచే కన్నీరైనా మీ స్పర్శతో చిరునవ్వుగా మారి..తలపెట్టే ప్రతి పనిలో విజయ బావుటా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి యాదవ్, బిగువు నాగేశ్వరావు, ఎస్.సుబ్రహ్మణ్యం, తడ జయంత్ బాబు, రాజేష్, తడ సురేష్, దెయ్యాల ప్రసాద్, నాగరాజు, శ్యాంబాబు, వెంకటేష్, తడ బాబు, కాతారి.ప్రభుదాస్, మురుగేష్, మరియు నాయకులు సురేష్, తతిదరులు పాల్గొన్నారు...

## 104 లో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి :



104 మొబైల్ మెడికల్ యూనిట్ లో ఖాళీగా ఉన్న డ్రైవర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి జిల్లా డిస్టిక్ మేనేజర్ రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆహ్వానం పలుకుతుందన్నారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు కింద ఇవ్వబడిన మా కాంటాక్ట్ నంబర్లను సంప్రదించాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్ సంక్షిప్త సమాచారం అర్హతలు డ్రైవర్ 10 పదవ తరగతి, చెల్లుబాటు అయ్యే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ (శాలరీ 16000/-), డేటా ఎంట్రీ: డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిగా ఉండాలి (15000/-శాలరీ) అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఎంపిక ప్రక్రియ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ,ఇంటర్వ్యూ, డ్రైవింగ్ టెస్ట్ తేదీలు డిసెంబర్ 27, 28 తేదీలలో 1 మార్కెట్ యార్డ్ గొల్లపూడి విజయవాడ మరియు 2 రెండవ డిఎల్ఓ ఆఫీస్, రుయా ఆస్పత్రి తిరుపతి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విజయవాడ కాంటాక్ట్ నెంబర్ 7587016988 తిరుపతి కాంటాక్ట్ నెంబర్ 7569797517 అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణిత తేదీల్లో వేదికకు హాజరు కావాలని కోరారు

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్‌ను కలిసిన ఉయ్యాల ప్రవీణ్

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపే



ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ ను నాయుడుపేట ఏఎంసి చైర్మన్ జనసేన పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటనలో పాల్గొని మంగళగిరికి



వెళ్తున్న సందర్భంగా ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ ను నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లా.కృష్ణారావు, గిండి.సతీష్, కుంపటి.శ్రీను, తాళ్ల రెడ్డి.శ్రీనివాస్, జ్యోతిష్, పలువురు జనసైనికులు కళ్యాణం శివ శ్రీనివాస్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు...

## ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీసిటీ ఎండీ అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీసిటీ, వరదయ్యపాలెం



ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం విజయవంతం అయినందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హర్షం వెలిబుచ్చారు. ఈ ప్రయోగం ద్వారా అమెరికాలోని ఏ.ఎస్.టి స్పేస్ మొబైల్ సంస్థకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అతి పెద్ద వాణిజ్య కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని తక్కువ భూకక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు ఇస్రో చైర్మన్ డా. వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఈ.ఎస్.పద్మకుమార్, ఇతర షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కొత్త తరం కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టడంలో ఇస్రో సాంకేతికను ప్రశంసించిన డా.సన్నారెడ్డి, ఇస్రో ప్రయాణంలో ఇదో మైలురాయిగా అభివర్ణించారు. ఈ విజయం ద్వారా అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం తన ఆధిపత్యం చాటుకోవడంతో పాటు, అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక మిషన్లకు శ్రీహరికోట కీలక వేదికగా మరోసారి నిరూపించబడిందని ఆయన వ్యాఖ్యానించారు...

## జిల్లా స్థాయిలో పిచ్చాటూరు త్రోబాల్ జట్టు విజయం

విజేత జట్టుకు
మండలాధికారుల సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు : నినిజిల్లా స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీల్లో పిచ్చాటూరు మండలానికి చెందిన త్రోబాల్ జట్టు విజేతగా నిలిచి మండ



లానికి గర్వకారణంగా నిలిచింది. వివిధ మండలాల నుంచి పాల్గొన్న జట్ల మధ్య జరిగిన పోటీల్లో పిచ్చాటూరు జట్టు అద్భుత ప్రతిభను కనబరచి జిల్లా స్థాయి కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా విజేతలైన త్రోబాల్ జట్టును మహమ్మద్ రఫీ, కే. హేమమాలిని, హెచ్. యుగంధర్ రాజు సత్కరించారు. జట్టు సభ్యులను అభినందిస్తూ, వారి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో పిచ్చాటూరు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొని జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ జట్టు, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అదే ఉత్సాహంతో ఆడుతూ తిరుపతి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులు ఆకాంక్షించారు క్రీడలతో ఐక్యత, ఆరోగ్యంనిఉపాధ్యాయుల్లో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో ఇలాంటి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధమవుతున్న త్రోబాల్ జట్టు మరింత సాధనతో విజయాన్ని అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాన్ ఆప్కాస్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి - సిఐటియు

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట

నాన్ ఆప్కాస్ లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీపల్లి.చెంగయ్య అన్నారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12వ పిఆర్సి కమిటీ నియామకం చేయాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆఫ్కాస్ సిబ్బందికి నాన్ ఆఫ్కాస్ సిబ్బందికి పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. నాన్ ఆప్కాస్ వారిని ఆఫ్కాస్ లో చేర్చాలన్నారు. గత జూలై నెల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. ఇందుకు సంబంధించిన జీవో వెంటనే ఇవ్వాలన్నారు. 2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 11వ తేదీ వరకు మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం జరిగిందన్నారు. 17 రోజుల సమ్మె సందర్భంగా ఆనాటి ప్రభుత్వంతో అనేక ఒప్పందాలు కుదిరాయన్నారు. ఒప్పందాలలో భాగంగా ఆఫ్కాస్ ద్వారా రిటైర్మెంట్ అవుతున్న వారికి 10 సంవత్సరములు సర్వీస్ ఉంటే 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని ఒప్పందం కుదిరిందన్నారు. ఆపైన ఏడాదికి 2000 చొప్పున ఇస్తామని ఒప్పందం కుదిరిందని అన్నారు. రిటైర్మెంట్ కి సంబంధించిన జీవో వెంటనే ఇవ్వాలని అన్నారు. ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షల నుండి ఏడు లక్షలకు పెంచుతామని ఒప్పందం కుదిరిందని అన్నారు. జీవో మాత్రం ఇంత వరకు ఇవ్వలేదని వెంటనే జీవో జారీ చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు డిఏ బకాయిలు సరెండర్ లీవ్ ల ఎన్కాష్మెంట్ మొదలగునవి ఇవ్వాలన్నారు. ఎన్.ఎమ్.ఆర్ లకు గత ఏడేళ్లుగా జీతాలు పెంచలేదన్నారు. వారికి 21 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. 2016లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. లేదంటే మున్సిపల్ డిపార్ట్మెంట్ 2013లో జారీ చేసిన జీవో ఆర్టీ నెంబర్ 16 15 ప్రకారం పిఆర్సి జీతాలు, డి ఎ, మధ్యంతర భృతి, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ జీతాలు ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ చెల్లించాలని వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. సిక్, డెత్, రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు ఇవ్వాలని అన్నారు. సిబ్బందిని పెంచాలని పని భారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కాలేషా, సురేష్, వేణుగోపాల్, పలువురు కార్మికులు పాల్గొన్నారు...



# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం

- పోస్టర్ల పై జంతు రక్తం చల్లి భయ భ్రాంతులకు గురి చేసే సంస్కృతి ఏమిటి?
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు అభినందనలు. అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు.
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతేక ప్రతినిధి – తిరుపతి

ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ..భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకు ముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని..వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రౌడీయిజం పై ఉక్కుపాదం రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని..సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతి భద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ.. అసభ్య పోస్టులు పెట్టే వారి పై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం పై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించి ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ..పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఐపిఎస్, జిల్లా కలెక్టర్, షిముషి డి.ఐ.జి, డా.వెంకటేశ్వర్ ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐ.పి.ఎస్, సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు...





# సత్యవేడు లో ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయండి సార్...

### కెవిబి పురంలో టిటిడి కల్యాణ మండపం ఏర్పాటు చేయాలి

### సీఎం నారా చంద్రబాబు నాయుడు కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు కలుపుతూ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాలు సత్యవేడు లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే ఆదిమూలం కలుసుకొని ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అలాగే పేద ప్రజలు కోసం కేవిబి పురంలో టిటిడి కల్యాణ మండపంలో నిర్మించాలని ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కోరారు. తన విజ్ఞప్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.



# భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవం

**ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సంఘచాలక్ మోహన్ జీ.భగవత్**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా. జితేంద్ర సింగ్**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్

సమగ్ర వికాసానికి భారతీయ చింతన అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాల నుండి కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వచ్చే1250 మంది ప్రతి నిధులతో జరిగే భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా ప్రారంభమైంది. ఈ సమ్మేళనం యొక్క ప్రారంభోత్సవం డిసెంబర్ 26 వ తేదీన అంగరంగ వైభవంగా జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలోని ప్రాంగణంలో ప్రారంభించడం జరిగింది. ఈ భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సంఘచాలక్ మోహన్, జీ.భగవత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా.జితేంద్ర సింగ్, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్ డా.సతీశ్ రెడ్డి, సిఎస్ఐఆర్ పూర్వ డైరక్టర్ జనరల్ విజ్ఞాన భారతి జాతీయ అధ్యక్షులు డా.శేఖర్ మాండే, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు మంత్రి అనగాని సత్య ప్రసాద్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు మరియు డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్ డా.సతీశ్ రెడ్డి విచ్చేసిన అతిథులకు స్వాగతోపన్యాసం చేసారు. సిఎస్ఐఆర్ పూర్వ డైరక్టర్ జనరల్ డా.శేఖర్ మాండే విజ్ఞాన భారతి గొప్పతనాన్ని, లక్ష్యాలను, చేస్తున్న కార్యకలాపాలను ఈ నాలుగు రోజుల భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఉద్దేశ్యాన్ని వివరించడం జరిగింది. కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా.జితేంద్ర సింగ్ మాట్లాడుతూ..ఈ విజ్ఞాన సమ్మేళం జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో నిర్వహించడం గౌరవమని తెలియజేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం ప్రగతిపథంలో ముందుకు దూసుకెళ్తుందని వివరించారు. ఆధునిక సాంకేతికను అత్యంత వైభవంగా వివిధ రంగాలలో విరివిగా ఉపయోగిస్తుందని తెలియజేశారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశీయ పరిజ్ఞానాన్ని అంతరిక్ష విజ్ఞానంలో కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రోజు భారత దేశం ఆయుధాలను ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసే స్థితిగి ఎదిగందని, కరోనా సమయంలో భారతదేశీయ వ్యాక్సిన్లు ప్రపంచానికి అందించని ఘనత మనకుందని వివరించారు. పరిశోధన రంగంలో భారతీయులు ముందంజలో ఉన్నారని తెలియజేశారు. ప్రస్తుతం భారతదేశం శాస్త్రసాంకేతిక రంగంలో 35వ స్థానంలో ఉందని 100 పరిశోధన పత్రికలలో 20 మనదేశం నుండే వెలువడుతున్నాయని, చైనా, అమెరికా తర్వాత 3వ స్థానంలో భారతదేశం ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శాస్త్రసాంకేతిక జ్ఞానాన్ని తెలుసుకోవాలని, అందుకోసం సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రంథాలను భారతీయ ప్రాంతీయ భాషలలో కూడా అనువాదం చేస్తున్నామని తెలియజేశారు. మన భారతీయ జ్ఞానపరంపరను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ గొప్ప జాతీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నందుకు విజ్ఞాన భారతికి అభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిథి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, పరమ పూజనీయ సర్ సంఘచాలక్ మోహన్, జీ.భగవత్ ప్రసంగం. భారతీయ దృష్టి ధర్మదృష్టి అని, ప్రతి ఒక్కరూ సుఖంగా జీవించాలని, వికాసమంటే స్వజీవితం ఆనందంగా ఉండటం కాదు, మనతో ఉన్న ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని, అందరి వికాసమే వికాసం అని, సర్వేపి సుఖినస్సన్తు అనే భారతీయ చింతన అందరూ ఆనందంగా ఉండాలని సూచిస్తోందని వివరించారు. భారతదేశం విశ్వాభివృద్ధికి ఏదో చెయ్యాలనే తపనతో ఉందని, అది కేవలం వికాసం మాత్రమే కాదు, అందరి యొక్క శారీరక, ఆధ్యాత్మిక, మానసిక ఆనందమని వివరించారు. త్వరలోనే భారతదేశం తన పూర్వవైభవం విశ్వగురుస్థానాన్ని అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జ్ఞాన పిపాసకు వివేకం తోడై, విజ్ఞానం ప్రపంచ శ్రేయస్సు కోసం అనే భావనతో ఉండాలన్నారు. మానవుల మనస్సే సర్వకార్యసిద్ధికి మూలమని, మన సంకల్పం దృఢంగా ఉంటే జ్ఞానసముపార్జన అత్యంత సులభమని తెలియజేశారు. ధర్మం మరియు విజ్ఞానం విరోధస్వభావం కలిగినవంటారు కానీ జ్ఞానం ఆధ్యాత్మికమైనది అంతరంగానికి సంబంధించినది, విజ్ఞానం బయటకు కనిపించే జ్ఞానమని తెలియజేశారు. ప్రమాణం మరియు అనుభూతులతో కూడినదే విజ్ఞానమని, ప్రతి ఒక్కరూ సత్యప్రమాణమైనదే నిజమైన విజ్ఞానంగా పరిగ్రహించాలని సూచించారు. మరలా దానిని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్ళడానికి భారతదేశం శాస్త్రసాంకేతిక విషయాలలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. ప్రతి వ్యక్తి శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక వికాసం పొంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ బాధ్యత విజ్ఞాన భారతి తన భుజస్కంధాల పై వేసుకుని అధ్యాపకుల్లో, పరిశోధకుల్లో మంచి శాస్త్ర సాంకేతిక విషయాల పై సదస్సులు, చర్చాగోష్ఠులు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని తెలియజేశారు. సంస్కృత భాషానిలయమైన సంస్కృత విశ్వ విద్యాలయంలో ఈ సదస్సు నిర్వహించడం అత్యంత హర్షణీయమని తెలియజేశారు. అనంతరం విజ్ఞాన భారతి, ఐ.కె.ఎస్ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ప్రచురించిన భారతీయ జ్ఞాన పరంపర ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే గ్రంథాన్ని వేదిక పై నున్న అతిథులచే ఆవిష్కరించడం జరిగింది. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ – ఛాన్సలర్ ఆచార్య జి.యస్.ఆర్.కృష్ణమూర్తి విచ్చేసిన ముఖ్య అతిథి పూజనీయ సర్ సంఘచాలక్ మోహన జీ.భగవత్ ని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాస్త్ర సాంకేతిక కేంద్ర మంత్రి డా.జితేంద్ర సింగ్ మరియు వేదిక పైన ఆసీనులైన అతిథులు డా.సతీష్ రెడ్డి, డా.శేఖర్, సి.మాండే, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్, స్టాంపులు మంత్రి అనగాని సత్యప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి సభాసంచాలకులుగా విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి వివేకానంద పాయ్ వ్యవహరించి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనం కన్వీనర్ మరియు విజ్ఞాన భారతి జాతీయ కార్యదర్శి కొంపెల్ల.సుబ్బరాయ శాస్త్ర వందన సమర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి కమీషనర్, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య మరియు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలు, ఐ.ఐ.టి, ఐజర్, ఐ.ఐ.ఎమ్ డౌరెక్టర్స్, వైస్ – చాన్సలర్స్, ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్స్, పురప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది...





# కాకినాడ టు శబరిమల మహా పాదయాత్ర-ప్రజా సంక్షేమమే పరమావధి

## 63వ యేట ఇరుముడి ధరించి 1470 కి.మీ.ల పాదయాత్ర

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

సాధారణంగా అయ్యప్ప భక్తులు పంబ నుంచి గానీ, ఎరిమేలి నుంచి పెద్ద పాదలో గానీ పాదయాత్రగా శబరి కొండపైకి వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం పరిపాటి. అయితే కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల నుంచి ఇద్దరు భక్తులు 1470 కిలోమీటర్ల పాదయాత్ర చేసి అయ్యప్ప దర్శనం చేసుకుంటుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయ్యప్ప భక్తితో వారుచేసేది పాదయాత్ర కాదని సాహస యాత్రని వారిని చూసిన జనం చెప్పుకుంటున్నారు. అయ్యప్ప స్వామిపై వారికున్న అపారమైన భక్తి వారిచేత అసాధ్యమైన విషయాలను సుసాధ్యమయ్యేలా చేస్తోంది. తూర్పుగోదావరి జిల్లా, తణుకు మండలం, మండపాకం గ్రామానికి చెందిన అర్జున్ (63), కాకినాడ, రేపూరు గ్రామానికి చెందిన ముమ్మిడి భవాని శంకర్ (44)లు అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తిగల వారు. 18 యేళ్ల క్రితం అర్జున్ స్వామి తన 18వ శబరియాత్రను చేపట్టగా, ముమ్మిడి భవాని శంకర్ కన్నిస్వామిగా మాలధరించి ఆయన వెంట కాకినాడ నుంచి శబరికొండ వరకు పాదయాత్రగా వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆపై ఇరువురు స్వంతంగా అయ్యప్ప ఆలయాలను నిర్మించి కలిసి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఆపై ఇరువురు పాదయాత్ర చేసినా కలిసి వెళ్లలేదు. మరో 18 యేళ్లకు వారి ఆశయం నెరవేరింది. ఇరువురు వారి ప్రాంతాల్లో నూతన అయ్యప్ప ఆలయాల నిర్మాణం పూర్తిచేశారు. ఈ ఏడాది కలసి పాదయాత్ర ప్రారంభించారు. భవానీ శంకర్ 18వ సారి శబరి యాత్ర చేస్తుండగా, అర్జున్ స్వామి 36వ సారి తన యాత్రను కొనసాగిస్తున్నారు. ప్రజా సంక్షేమం కోరుతూ ఇరుముడి ధరించి 1470 కిలోమీటర్ల పాదయాత్రను కొనసాగిస్తున్నారు. వీరిలో భవానీ శంకర్ నవంబరు 30వ తేదీన రేపూరు నుంచి యాత్రను ప్రారంభించగా, అర్జున్ స్వామి డిసెంబరు 4వ తేదీ తణుకు నుంచి యాత్రను ప్రారంభించారు. 22 రోజులుగా కలసి యాత్ర కొనసాగిస్తున్నామని మకర జ్యోతికి శబరిమలకు చేరుకుంటామని వారు తెలిపారు. వేల కిలోమీటర్ల యాత్రలో వీరికి వీరే సాటి శబరి కొండకు వీరు చేసే యాత్రలు విని అందరూ నోరెళ్లబెడుతున్నారు. వీరిలో అర్జున్ స్వామి ఏడుసార్లు ఇలా తణుకు నుంచి శబరి కొండకు ఇరుముడితో పాదయాత్ర చేశారు. ఇందులో నాయుడుపేట మీదుగా మూడు సార్లు, సేలం, దిండిగల్ మీదుగా రెండు సార్లు, తిరుత్తని అరకోణం మీదుగా రెండు సార్లు పాదయాత్రగా వెళ్లగా, మోటారుసైకిల్ మీదుగా మూడుసార్లు, సైకిల్‌పై ఐదుసార్లు యాత్ర కొనసాగించాడు. ప్రస్తుతం 62 సంవత్సరాల వయస్సులో ఇరుముడి ధరించి పాదయాత్ర చేస్తున్న ఈయన భక్తికి పరవశించి అందరూ ఆశీర్వచనాలు తీసుకుంటున్నారు. గణపతి గురుస్వామి ద్వారా తాను ఈ భక్తిమార్గంలో నడుస్తున్నానని ఆయన తెలిపారు. ముమ్మిడి భవానీశంకర్ నాలుగు సార్లు పాదయాత్రగా వెళ్లగా, ఒకసారి బైక్‌యాత్ర చేశారు. ప్రస్తుతం ఐదవ సారి యాత్ర చేస్తున్నారు. వేలు గురుస్వామి ద్వారా తాను ఈ భక్తిమార్గంలో నడుస్తున్నాని ఆయన తెలిపారు. పెట్రోలు బంకులు, ఆశ్రమాలు, గుళ్ల వద్ద తలదాచుకుంటూ మార్గంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రాలు దర్శించుకుంటూ యాత్రను కొనసాగిస్తున్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

## రోడ్ల విస్తరణ, ఆధునిక ఫుట్‌పాత్‌లకు ప్రణాళికలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన ప్రత్యేక అభివృద్ధి పాలన విధానాల్లో భాగంగా పట్టణ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రానున్న మహాశివరాత్రి ఉత్సవాల నాటికి భక్తుల సౌకర్యార్థం, పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు రోడ్ల విస్తరణతో పాటు అత్యాధునిక ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలో ట్రాఫిక్ లేని శ్రీకాళహస్తిని చూడబోతున్నామని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుండటంతో రహదారుల ఇబ్బందులు, రద్దీ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో.. పట్టణానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని చెబుతూ..రోడ్ల విస్తరణ, ఫుట్‌పాత్‌ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కోరారు. అభివృద్ధి చెందిన, శుభ్రమైన, సౌకర్యవంతమైన శ్రీకాళహస్తిని చూడాలన్నదే తన బలమైన సంకల్పమని ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు...







# అమ్మవారి సేవలో ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

శ్రీపద్మావతి అమ్మవారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఎఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్లు, రమేష్, ముని చంగల్రాయులు, సురేష్, ఇన్స్పెక్టర్లు చలపతి, ప్రసాద్, సుబ్బరాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కు తిరుచానూరు పత్రిక విలేకరు ఘనంగా స్వాగతం పలికారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ ని కలిసిన వారిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రాజు, ఈనాడు రిపోర్టర్ కుమార్ రాజా, నేటి మనదేశం రిపోర్టర్ తారక, హెచ్ఎంటీవీ రిపోర్టర్ కే.వేణుయాదవ్, బిగ్ టీవీ రిపోర్టర్ మురారి, విశాలాంధ్ర రిపోర్టర్ యం.సురేష్, రాజ్ న్యూస్ రిపోర్టర్ కుశల్, 99టివి రిపోర్టర్ మోహన్ రాయల్, సిటీ కేబుల్ రిపోర్టర్ శివకుమార్ రెడ్డి, టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ మునిరాంరెడ్డి, సాక్షి రిపోర్టర్ నరేష్ రెడ్డి, గరుడ న్యూస్ రిపోర్టర్ హరి, వార్త రిపోర్టర్ కళ్యాణ్, క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ రిపోర్టర్ వినాయక, ఆంధ్రప్రభ రిపోర్టర్ అమర్, ప్రజాభూమి రిపోర్టర్ ప్రసాద్ రెడ్డి తదితర రిపోర్టర్లు పాల్గొన్నారు...



# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, డిసెంబరు 27, 2025




## క్రీడలతో ఆరోగ్యం, ఆహ్లాదం

### అట్టహాసంగా ప్రారంభమైన హాకీ పోటీలు

ప్రజాభూమి,పులివెందుల టౌన్

క్రీడలతో ఆరోగ్యం ఆహ్లాదం పొందవచ్చు అని మున్సిపల్ కమిషనర్ డి రాముడు, హాకీ ఆంధ్ర ప్ర దేశ్ అధ్యక్షులు బీమ్ చాణిక్ రాజు లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడా మైదానం లో అస్మిత కే లో ఇండియా హాకీ సబ్ జూనియర్ బాలికల సౌజోన్ హాకీ పోటీలను మున్సిపల్ కమిషనర్ డి రాముడు , హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్ రాజు లు కడప జిల్లా హాకీ అధ్యక్ష కార్యదర్శులు రవిచంద్ర, శేఖర్ లతో అటహాసంగా ప్రారం భిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యం ఆహ్లాదం కూడా పెంపొం దించుకోవచ్చు అన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా బాలికలు రాణించాలని



వారు ఆకాంక్షించారు. ఈనెల 30వ తేదీ వరకు హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సందర్భంగా తమిళనాడు వర్సెస్ కర్ణాటక బాలికల జట్ల మధ్య జరిగిన పోటీలో కర్ణాటక-2-గోల్స్ తో విజయం సాధించింది.రెండో మ్యాచ్- ఆంధ్ర ప్రదేశ్- కేరళ జట్ల మధ్య జరిగిన పోటీలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు 10-1 గోల్స్ తేడాతో కేరళ జట్టుపై ఆంధ్ర ప్రదేశ్ జట్టు విజయం సాధించింది అని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి భవాని శంకర్ తెలియజేశారు. ఈ హాకి పోటీలలో సూర్య ప్రకాష్, సుధీర్, అనిల్ , భవాని శంకర్ , పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్ హాకీ కోచ్ రవి ప్రకాష్ ,రవి లతో పాటు,హాకీ ఆంధ్రప్రదేశ్ ట్రెజరర్; థామస్ పీటర్, భవాని శంకర్ లు పర్యవేక్షించారు.



## సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, పుట్లూరు

భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు నిండి 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పుట్లూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ! 1925 సంవత్సరములో సిపిఐ పార్టీ ఆవిర్భవించి స్వాతంత్య్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది, అలాగే దేశంలో భూసంస్కరణలకు మూలం దున్నేవాడిదే భూమి శ్రమకు తగ్గ ప్రతిఫలం ఎనిమిది గంటల పని విధానం భూస్వాముల దొరల దురాగతాలకు వ్యతిరేక పోరాటం కొన్ని లక్షల ఎకరాల భూ పంపిణీ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక సోదరులకు మెరుగైనటువంటి జీతం సమాచార హక్కు చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం జాతీయ ఆహార భద్రత చట్టం 18 సంవత్సరాలకే ఓటు హక్కు మరెన్నో చట్టాల రూపు కల్పనకు నాంది పలికినటువంటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే భారతదేశంలో సమూలమైనటువంటి మార్పులు సామాజిక సమానత్వం ప్రభుత్వ రంగంలో విద్య వైద్యం కల్పితంగా వచ్చి ఉండేది. బడుగు బలహీన వర్గాలు, న్యాయం జరగాలన్న పెత్తందార్ల ఆధిపత్యం తగ్గాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ తోనే సాధ్యమవుతుంది. అలాగే వామ పక్ష పార్టీల పోరాట ఫలితముతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చెప్పి ఉపాధి హామీ చట్టం పేరు మార్చి కొత్త పేరు పెట్టి రోజు వేతనం 240 రూ "తగ్గించి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నది ప్రతి రాజకీయ పార్టీలు ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై స్పందించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు, రాజు, బాలు, పెద్దన్న, ఓబుళపతి, సురేంద్ర, నడిపి నారాయణ, దాదీరు, దేవరాజు, నారాయణ, రాజు పాల్గొన్నారు.

## బెడ్డింగ్ సెంటర్ లో వ్యక్తి దారుణ హత్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారి కి పక్కనే అంబేద్కర్ సర్కిల్ లో ఉన్న ఓ బెడ్డింగ్ సెంటర్ లో కర్ణాటక ప్రాంతానికి చెందిన వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక మిడిగేసి తాలూకా కేతేగౌడ హళ్లి కి చెందిన మహిపాల్ సెల్ ఫోన్ దొంగతనానికి పాల్పడ్డాడని కర్ణాటక గౌరిబిదనూరు ప్రాంతానికి చెందిన శివ, బాబు అనే వ్యక్తులు హతమార్చారు. మహిపాల్ ను తోడుకొని వచ్చి బెడ్డింగ్ సెంటర్ లో ఉదయం నుండి రాత్రి వరకు చిత్రహింసలకు గురిచేసి ఆపై ఇనుప రాడ్ తో హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. స్థానిక బెడ్డింగ్ సెంటర్ నిర్వాహకుడి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. అతడు వివరాలను గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహిపాల్ ను హత్య చేసిన ఇరువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. సెల్ ఫోన్ దొంగలించాడనే మహిపాల్ ను హత్య చేశారా ఇతరత్రా కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రత్యేక గ్రీవెన్స్

### -మున్సిపల్ చైర్మన్, బాలకృష్ణ పిఏలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి, పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడంతో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, బాలకృష్ణ పిఏలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో పట్టణ వ్యాప్తంగా 38 వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన వచ్చిన అర్జీలను స్వీకరించారు. పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు తాము ప్రభుత్వం నిర్దేశించిన విధంగా టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకుని ఆరు మాసాలు అవుతున్నప్పటికీ తమకు టైలరింగ్ మిషన్ లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. పలువురు మహిళలు తమకు సొంత ఇల్లు లేదని ఇంటి స్థలాలను కేటాయించాలని ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఆటోనగర్ లో నివాసముంటున్న షేక్ షావల్లి 90 శాతం వికలాంగత్వం ఉందని, రూ. 15 వేలు పెన్షన్ ఇవ్వాల్సి ఉంటే రూ. 6 వేలు ఇస్తున్నారని వికలాంగుడిని ఎత్తుకొని గ్రీవెన్స్ వద్దకు వచ్చి చూపించి సమస్యను ప్రజాప్రతినిధులు అధికారులకు వివరించారు. అదేవిధంగా పలువురు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి, పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించాలని బాలకృష్ణ ఆదేశించడం జరిగిందన్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి నెలా ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకొని, సాధ్యమైన వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. సాధ్యం కానివి కొంత కాల వ్యవధి తీసుకొని వాటిని సైతం పరిష్కరిస్తున్నామన్నారు. బాలకృష్ణ స్థానికంగా లేకపోయినప్పటికీ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు తమను అప్రమత్తం చేస్తున్నారన్నారు. సమస్యలతో పాటు సంక్షేమం, అభివృద్ధిపై సైతం బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఇందులో భాగంగానే పట్టణ అభివృద్ధి కోసం రూ.92.50 కోట్లు నిధులు తీసుకురావడం, పట్టణంలో అంతర్గత పైప్ లైన్ ఏర్పాటుకు, ఇతర అభివృద్ధి పనులకు డిపిఆర్ లు సిద్ధం చేసి ప్రభుత్వాలకు నివేదికలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాలపై ఇప్పటికే బాలకృష్ణ కేంద్ర మంత్రులు సైతం కలిసి నిధులు విడుదల చేయాలని కోరారని, త్వరలో ఈ నిధులు సైతం పట్టణానికి వస్తాయన్నారు. ప్రస్తుతం నిర్వహించిన స్పెషల్ గ్రీవెన్స్ సెల్ కు 54 ఫిర్యాదులు వచ్చాయని, అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రైస్ వెంకటేష్, మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్, ఇతర టిడిపి నాయకులు, అన్ని శాఖల అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠినచర్యలు

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ఇతర ప్రదేశాల్లో పురపాలక సంఘ అనుమతులు తీసుకోకుండా ఎవరైనా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ విషయంపై శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాలు, వివిధ సంస్థలు వారి ప్రచారాల కోసం పురపా లక సంఘ అనుమతులు తీసుకోకుండా ప్రధాన కూడల్లు, ప్రధాన రహదారులు, ముఖ్య ప్రదేశాల్లో ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల ప్రజా రహదారి భద్రత, వాహనాల రాకపోకలకు అంతరాయం, పాదాచారుల భద్రత, విద్యుత్ తీగల ప్రమాదాలు అనుభవించే అవకాశాలు ఉంటాయన్నారు. అదే విధంగా ప్రజాశాంతి భద్రతల దృష్ట్యా పురపాలక సంఘ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇటువంటి నోటీసు ఇవ్వకుండా వాటిని పొరపాలక సంఘం వారు తొలగించడంతోపాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే పురపాలక సంఘం వారిని సంప్రదించి అనుమతులు తీసుకోవాలన్నారు.

## కామన్ అడ్మిషన్ టెస్ట్ లో ట్రిబుల్ ఐటీ విద్యార్థి ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయ పరిధిలోని ట్రిబుల్ ఐటీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో చదువుతున్న సయ్యద్ మహమ్మద్ సైఫ్ అనే విద్యార్థి గత రెండు రోజుల కిందట విడుదల చేసిన క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్)2025 ఫలితాలలో 98.18 పర్సంటైల్ సాధించారు.ఈ సందర్భంగా సదరు విద్యార్థి ప్రఖ్యాత ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సంస్థలలో సీటు దక్కించుకోగలరని సిఎస్ఇ విభాగపు అధిపతి డాక్టర్ రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్ సదరు విద్యార్థిని అభినందించారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించే ప్రయత్నం

### మాజీ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను విడుదల చేసే దానికి. అడ్డంకులు సృష్టిస్తుంది అని. గ్రామపంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులపై ఆంక్షలు. రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను అడ్డుకుంటూ నిరంకు శత్వం తో దొడ్డిదారిన మలించే కుతంత్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెరతీసింది అని. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు మండలం. జిల్లా పరిషత్ లకు విడుదలైన వందల కోట్ల ఆయా స్థానిక సంస్థలు అవసరాలకు ఖర్చు పెట్టనివ్వకుండా. ఆదేశాలు జారీ చేసింది .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి స్థానిక సంస్థల కు. కేంద్రం నిధులు ఇవ్వకుండా తొక్కి పెడుతున్న బాబు సర్కార్ తాజాగా మరో అడుగు ముందుకేసి వాటిని తాము చెప్పిన పనులకు మాత్రమే వినియోగించాలని . ఆంక్షలు విధించడం ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన. గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచింది. 2025/2026 ఆర్థిక సంవత్సరానికి.1.026 కోట్ల నిధులను .ఈ ఏడాది అక్టోబర్లో రాష్ట్రంలో స్థానిక సంస్థలకు కేంద్ర విడుదల చేసింది. నిబంధనల ప్రకారం కేంద్రం నుంచి విడుదల చేసిన పది రోజుల్లో .వాటిని సంబంధిత గ్రామపంచాయతీ .మండల పరిషత్. జిల్లా పరిషత్. ఖాతాల్లో జమ చేయాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి మూడు నెలల పైగా ఇతర అవసరాలకు వాడుకోవడం జరిగింది తప్పనిసరి పరిస్థితుల్లో ఎట్టకేలకు డిసెంబర్ 18న ఆ నిధులను విడుదల చేసిన మరో మెలిక పెట్టింది .ఆ నిధులను. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఖర్చు చేయవద్దని ఎంపీడీవోలకు ఆదేశించింది. వాటిని తాము చెప్పిన ప్రకారమే ఖర్చు చేయాలని ఆదేశించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు. గ్రామపంచాయతీ. మండల. జిల్లా పరిషత్. తీర్మానాలకు అనుగుణంగా కాకుండా తాము చెప్పిన పనులకే నిధుల కేటాయించాలని ఆదేశించడం గతంలో ఎన్నడూ జరగలేదని. సర్పంచుల పదవీకాలం వచ్చేయడాది ఏప్రిల్ రెండో తారీకు కల్లా పూర్తి అవుతుంది. మొదటి విడత ఇచ్చిన .1.026. కోట్ల తో పాటు రానున్న మార్చి నెలాఖరులోగా రెండో విడత 1000 కోట్లు కేంద్రం నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నిధులు రావాల్సి ఉన్నది . 2000 కోట్లు పైగా కేంద్ర నిధులు ఇస్తున్నప్పటికీ బాబు సర్కార్. స్థానిక సంస్థలకు అందకుండా అడ్డుపడుతుంది అని స్థానిక అవసరాలకు అనుగుణంగా కాకుండా తాము చెప్పిన వాటికే వాడాలని. చెప్పడం ప్రజాస్వామ్య పద్ధతిగా ఎన్నికైన సంస్థలను . కుని చేయడమే అని. జగన్ హయాంలో సర్పం చు ల ఆధ్వర్యంలోనే. చెల్లింపులు జరిగేవని. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా వైఎస్ఆర్సిపి హ యాంలో అడుగులు ముందుకు పడ్డాయి. సర్పంచులు .ఎంపీపీలు. జడ్పీ చైర్మన్లు .ఆధ్వర్యంలో స్థానిక సంస్థల పాలకవర్గాలకు వాటి పరిధిలో స్థానిక అవసరాలకు. అనుగుణంగా అభివృద్ధి పనుల కు . ఖర్చు చేసుకునే విధంగా. గ్రామపంచాయతీ మండల పరిషత్. జిల్లా పరిషత్ వారు తీర్మానించిన పనులకే ఆ నిధులను ఆ గ్రామీణ స్థానిక సంస్థల ప్రత్యేక బ్యాంక్ ఖాతాలో జమ చేసే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందని. అంతకుముందు .టిడిపి. హయాంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులపై నియంత్రణను సిఎఫ్ ఎంఎస్ పరిధిలో ఉంచుకోవడంతో గ్రామ పంచాయతీలు. మొక్కుబడి కార్యక్రమాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు నిధులు ఉన్న ఖర్చు చేసే అధికారం వారికి లేదని. నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సీపీఐ కాలనీలో శుక్రవారం సీపీఐ పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్, దాదాపీర్ మాట్లాడుతూ, కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యలపైన రాజీలేని పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సీపీఐకి దక్కిందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ తెల్లదొరలను దేశం పొలిమేరల నుంచి తరిమికొట్టడానికి, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్య్రం కావాలని కమ్యూనిస్టు పార్టీగా సీపీఐ పిలుపునిచ్చిందన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా నిత్యం పోరాడుతోందన్నారు. సీపీఐ పార్టీలో పనిచేసిన అమరవీరుల యొక్క త్యాగాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారుతీరెడ్డి, బాబు, చౌళూరు రవికుమార్, నరసింహమూర్తి, సమీవుల్లా, కమల్ భాష, నౌషాద్, లింగప్ప, ముత్యాలప్ప, సురేష్, సబీరా, జ్యోతి, మాబ్జాన్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### అవగాహన రాహిత్యంగా మాట్లాడడం సబబు కాదు :వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లా డాల ని వైకాపా రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు రసూల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, లు అన్నారు. శుక్రవారం వారు పాత ఎమ్మెల్యే కార్యా లయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే కడప బెంగుళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. ఆయన అకాల మరణంతో ఆ పనులు నిలబడిపోయాయని వారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆ పనులకు సంబంధించి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు 9.8. 2024లో పెండ్లి మర్రి టు పుట్టపర్తి వరకు నిలబడిపోయిన పనులను ప్రారంభించాలని వినతి పత్రం కూడా ఇవ్వ డం జరిగిందన్నారు. కానీ కేంద్రం స్పందించకపోవడంతో ఆ పనులు అలాగే పెండింగ్లో నిలబడిపోయా యి అన్నారు. ముద్దనూరు టు బెంగళూరు వయా ముదిగుబ్బ మీదుగా లైను పనుల కోసం ఎన్నోసార్లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. పార్లమెంటులో ఆయన ప్రస్తావన కూడా లేవనెత్తడం జరిగిందన్నారు. వైజాగ్ నుంచి ధర్మవరం పోయే ట్రైన్ కోసం ముద్దనూరులో నిలిపే విధంగా చూడాలని రైల్వే మంత్రి తో మాట్లాడి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇవన్నీ వాస్తవాలు తెలియకుండా ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇష్టానుసారం మాట్లాడడం పద్ధతి కాదన్నారు. నంద్యాల వయా జమ్మలమడు గు వయా కడప మీదుగా రైల్వే లైను గత ప్రభుత్వం లోనే వచ్చిందన్నారు. ఈ రైల్వే లైన్ల కోసం కృషి చేసిన వ్యక్తులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవి నాష్ రెడ్డిలే అన్నారు. ఇప్పటికైనా నిలబడిపోయిన రైల్వే పనులను మీ ప్రభుత్వంలోనైనా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు ప్రదీప్ రెడ్డి, శ్రీరాములు, వెంకటరెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల తరబడి ఉన్న వివాదానికి కలిగిన పరిష్కారం

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి,కడప సిటీ:




శుక్రవారం టిడిపి పోలీట్ బ్యూ రో సభ్యుడు ఆర్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ముందు ప్రచారంలో పెద్దదర్గా కమిటీ మెంబర్లకు ఓ ట్లు వేసి మాధవి రెడ్డిని గెలిపిం చమని అభ్యర్థించినారు.ఆ సమయంలో దర్గా కమిటీ సభ్య లు ఆయన దృష్టికి తీసుకు వ చ్చిన కమిటీ అంతర గత సమస్యను మన ప్రభుత్వం వచ్చిన పిమట నేను పరిష్కరిస్తాను అ ని మాట ఇచ్చినారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అ యన నేడు కీలక ఘట్టానికినా ంది పలికారు.గత రెండేళ్లుగా కడప పెద్ద దర్గా సజ్జదే నషీన్, ముతువల్లి ఆరిఫుల్లాహ్ హు స్సేనికు, రాష్ట్ర ముతువల్లిల సంఘం అధ్యక్షులు కె.ఎం.ష కీల్ షఫీకి మధ్య తార స్థాయి లో నెలకొన్న వివాదాలకు నేడు హైదరాబాద్ లోని ఆయన కా ర్యాలయంలో శాశ్వత పరిష్కా రం చేశారు.ఈ రాజీ కార్య క్రమ ంలో కడప పట్టణ టీడీపీ అధ్య క్షులుపి.మన్సూర్ అలీ ఖాన్,పె నుగొండ హజరత్ బాబా, ఫక్రు ద్దీన్, దర్గా సజ్జదే నషీన్ తాజ్ బాబా,కదిరి కుటాగుల దర్గాపి ఠాధిపతి ఊబేదుల్లా కీలక పా త్ర పోషించారు.పెద్దల సమక్షం లో,ఆయన మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ కాలంగా కొనసాగుతు న్న ఉత్కంఠకు తెరపడింది. ఇ క నుంచి సభ్యులు అందరూ కలిసిమెలిసి ఉండాలని, దర్గా అభివృద్ధికి సహకరించుకోవాల ని ఆయన అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్. రీ సర్వే గ్రామసభ - అవగాహన ర్యాలీ

పెద్దదోర్నాల ప్రజాభూమి




ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం,ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ రిసర్వే గ్రామసభ, ప్రజలకు అవగాహన ర్యాలీ పెద్ద దోర్నాల్లో అధికారులు రాజకీయ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొని శుక్రవారం నిర్వహించారు.భూమిరీ సర్వే గ్రామ సభ తాసిల్దార్ అశోక రెడ్డి అధ్యక్షతన జరిగింది.తాసిల్దార్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఈ సర్వే ప్రాజెక్టు రీసర్వే గ్రామసభ ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ భూమి,రస్తాలు ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణను సర్వే చేసి భూమిని ప్రభుత్వం ఆక్రమించుకుంటుందని అన్నారు.రస్తాలు,ప్రభుత్వ భూమి ఆక్రమించుకుంటే కొలతలు వేసి భూమిని అనుభములోనున్న వారి నుండి ప్రభుత్వము తీసుకుం



టుందన్నారు. దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ షేక్.మాబు మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే సర్వేరు, వీఆర్వోలుకొలతలు వేసి భూమిని ప్రభుత్వము తీసుకుంటుందన్నారు. రాస్తాను పోరంపోగు భూములు లను ప్రభుత్వము ఆధీనంలోకి తీసుకుంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ షేక్ మాబు ఆర్ ఐ వి నాగేశ్వరరావు బట్టు సుధాకర్ రెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేతి వెంకటమురళి బిజెపి మాజీ అధ్యక్షులు సురవరం వీరారెడ్డి జెడి లక్ష్మయ్య పప్పతి పెద్ద సుబ్బారావు దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య చెంచయ్య వీఆర్వోలు సర్వేర్లు తంగిరాల చెన్నారెడ్డి దుగ్గంపూడి సుబ్బారెడ్డి దానం డీలర్ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు కోటి ఆదినారాయణ మృతి..హరీష్ బాబు నివాళి

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గం తిప్పేపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పా ర్టీ నాయకులు కోటి ఆదినారాయణ అనా రోగ్య కారణాలతో మృతి చెందడం అత్యంత విషాదకరమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తీవ్ర ది గ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే హరీష్ బాబు శుక్ర వారం తిప్పేపల్లి గ్రామానికి వెళ్లి కోటి ఆదినారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాం జలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుం బ సభ్యులను పరా మ ర్శించి ధైర్యం చెప్పి, కోటి ఆదినారాయణ మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని పే ర్కొ న్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు ఫోన్ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కోటి ఆదినారాయణ కుటుంబ సభ్యులను మాట్లాడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కోటి ఆదినారాయణ మరణ వార్త విని తాను తీవ్రంగా దిగ్భ్రాం తికి లోన య్యా నని, ధర్మవరం వచ్చినప్పుడు తప్పకుండా తిప్పేపల్లి గ్రామానికి వచ్చి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తానని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పోతు కుంట రాజు, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, పెద్దకోట్ల ఆనంద్, బీజేపీ నాయ కులు, కార్య కర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి ఆదినారాయణ సేవలను స్మరించుకున్నారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,opposite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

శనివారం 27, డిసెంబర్ 2025

## మొక్కజొన్న పంట సాగును సాంప్రదాయ పద్ధతిలో సాగు చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండలం, శుక్రవారం నాడు మండల వ్యవసాయ అధికారి డి ముత్యా లరావు అంకాలంపాడు, కె. ఎస్. రామవరం, కళ్ళచెరువు గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సంబం ధించి వరి పంట కోతలు పూర్తి అవుతు న్నాయని, అనంతరం రైతులు మొక్కజొన్న పంట సాగు చేయడం జరుగుతుందని తెలిపా రు. మొక్కజొన్న సాగు చేయు రైతులు సాంప్రదాయ పద్ధతిలో కాకుండా నేరుగా విత్తనం విత్తె పద్ధతి పాటించాలని తెలిపారు. ఈ పద్ధతి వలన సుమారుగా దుక్కి ఖర్చులు ఒక ఎకరానికి మూడు వేల నుండి 4000 రూపాయల వరకు ఆదా అవుతుందని తెలిపా రు. సమయం ఆదా అవుతుందని తెలిపారు. మొక్కలు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా కలిగి ఉంటాయని తద్వారా పురుగులు తెగుళ్ల ఆశించడం తగ్గుతాయని తెలిపారు. మొక్క వేళ్ళు భూమిలో దృఢంగా పెరుగుతాయని తద్వారా భూమిలో ఉన్న పోషకాలను త్వరగా గ్రహించుకొని మొక్కలు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయని తెలిపారు. ఈ పద్ధతి వలన గాలి వెలుతురు సమృద్ధిగా లభిస్తాయి అని తద్వారా పంట ఆరోగ్యవంతంగా పెరిగి నాణ్యమైన దిగుబడులు లభిస్తాయని తెలిపారు. ఈ పద్ధతి పాటించడం వలన ఖర్చు తగ్గుతుందని నిఖర ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కావున రైతులందరూ కూడా మొక్కజొన్న పంట నేరుగా పద్ధతిని పాటించాలని, వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకోవాలని తద్వారా నికర ఆదాయం పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

## బుట్టాయగూడెం పంచాయతీ పునర్వ్యవస్థీకరణపై గ్రామస్తుల మిశ్రమ స్పందన.




ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

బుట్టాయగూడెం పంచాయతీ పునర్వ్యవస్థీకరణపై పంచాయితీ ప్రజల నుండి మిశ్రమ స్పందన వెలువడింది. స్థానిక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం పంచాయతీ పునర్వ్యవస్థీకరణ, నూతన పంచాయతీల ఏర్పాటుపై పంచాయతీ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు నూతన పంచాయతీల ఏర్పాటు, పంచాయతీ పునర్వ్యవస్థీకరణ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహించిన పంచాయతీ అధికారులు గ్రామసభలో పంచాయతీ ప్రజలు వెలిబుచ్చిన అభిప్రాయాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తామని పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు తెలిపారు. బుట్టాయగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, ఉపసర్పంచ్ కుందుల శ్రీనివాస్, ఎంపీటీసీ తెల్లం రమణ, ఈవోపిఆర్డి ఇ ఎస్ ఎస్. శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ప్రతిభకు పురస్కారం

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్
- 2011 నుండి అందిస్తున్న డా.జొన్నకూటి ప్రమోద్



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్ళపూడి మండలం పైడిమెట్ట గ్రామం లోని ఎపిఫానియా లూథరన్ దేవాలయం నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పదవ తరగతి లో మెరిట్ సాధించిన విద్యార్థుల కు ప్రతిభా పురస్కారం అందించడం జరిగింది. శ్రీ జొన్నకూటి వెంకయ్య మరియు శ్రీమతి జొన్నకూటి మంగమ్మ మెమోరియల్ అవార్డు పేరు తో 2011 నుండి గ్రామానికి చెందిన డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. 2024–25 విద్యా సంవత్సరం లో గ్రామానికి చెందిన శిరిగినీడి పూజ సత్యదేవ్, తండ్రి కృష్ణారావు 590/600 మార్కులు, కొప్పాక వైష్టవి తండ్రి రాజశేఖర్ 540/600 సాధించి ఈ పురస్కారం అందుకున్నారు. విద్యార్థులను శాలువా ప్రశంస పత్రం, నగదు పురస్కారం మరియు బైబిల్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట పేరిష్ పాస్టర్ రెవ డి సుధీర్ బాబు, గుణదల పేరిష్ పాస్టర్ రెవ జె వి అరుణ్ కుమార్, మాజీ ఎంపిపి కొప్పాక కోట్నిస్, దుర్గారావు మాస్టర్, పి సి సి పుష్పరాజు, గెడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ లిస్టును సచివాలయాల్లో ప్రదర్శించిన అధికారులు



ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం

మండల పరిధిలోని వడ్డిగూడెం, రామవరం, రాజుపేట చిన్నమట్టపల్లి ఈ నాలుగు పంచాయతీల్లోని పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ పి డి ఎఫ్ లిస్టును ఆయా సచివాలయాల్లో, తహసిల్దార్ కార్యాలయంలోనూ ఎంపీడీవో కార్యాలయంలోను ప్రజలు తిలకించేందుకు అధికారులు శుక్రవారం ప్రదర్శించారు. వడ్డీగూడెం పంచాయతీలోని విఆర్ పురం, వడ్డీగూడెం, ధర్మతాళ్ల గూడెం గ్రామాల పిడిఎఫ్ లిస్టును, రామవరం పంచాయతీ పరిధిలోని రామవరం, రామవరంపాడు చోప్పల్లి, కొప్పల్లి, సోముల గూడెం, శబరి రాయి గూడెం గ్రామాల పిడిఎఫ్ లిస్టును, రాజుపేట పంచాయతీ పరిధిలోని రాజుపేట, రాజుపేట కాలనీ గ్రామాల లిస్టును చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని చింత రేగుపల్లి, ప్రతిపాక, గుండుగూడెం, కన్నాయిగూడెం గ్రామాల పిడిఎఫ్ లిస్టును ఆయా సచివాలయాల వద్ద అధికారులు ప్రదర్శించారు. ఈమేరకు అసిస్టెంట్ కలెక్టర్, శ్రీ సాయిత్, స్తానిక తహసీల్దారు వై సరస్వతి వడ్డీ గూడెం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, నిర్వాసితులతో మాట్లాడారు. ఈ సందరరేగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులు అయి ఉండి సదరు జాబితాలలో పేర్లు రాని పిడిఎఫ్ లకు విచారణ అనంతరం అనుబంధ అర్హుల జాబితాలను మరల ప్రచురించటం జరుగుతుంది అని, సదరు విషయంలో ఎవరూ కూడా ఆందోళన చెందవద్దు అని ఆయన స్పష్టం చేశారు.

## బాబా తత్వం అలవాటు చేసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

బాబా అంటే ప్రేమ కు ప్రతిరూపమని, కొడుకు పట్ల అమ్మ కున్న ప్రేమ కంటే, తనను పిలిచే భక్తులపై అపార ప్రేమ ను కురిపించే గొప్ప దైవమని మైనంపాటి ప్రసాద్ అనే వక్త తన ప్రసంగం లో పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామం శ్రీ కాకర్ల రామయ్య కల్యాణ మండపం లో షిర్డీ సాయి సేవ దళ్ అద్వర్యం లో చేపట్టిన సాయి భక్త సమ్మేళనం అనే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమం లో పాల్గొన్న పలువురు వక్తలు సాయి తత్వాన్ని తెలిపే ప్రవచనాలు చేశారు. సాయి ఆలయాల నిర్వాహకులు ధనుంజయ మాట్లాడుతూ బాబా గురించి విమర్శించే వాళ్ళ ను ఎదుర్కొనేందుకు సాయి భక్తులు అంతా ఏకం అవ్వాల్సిన అవసరం ఉందని, ఆ సమయం ముందుందని, దానికోసం సాయి భక్తులంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. సాయి దైవమని కొందరు, దైవం కాదని మన మతం కాదని హిందువని ముస్లిం అని ఎంతో మంది తల్లులు కలిసి అందించె ప్రేమను బాబా ఒక్కరే అందించ గల మహోన్నత వ్యక్తి అని, సాయి ని విమర్శించే ఎవరికైనా ధీటుగా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బాబా చెప్పిన శ్రద్ధ, సభూరి అన్న విధానాన్ని పాటించాలని, సాటి వారి పట్ల జాలి దయ కలిగి ఉండాలని, ప్రతి ఇంటా సాయి సచ్చరిత్ర ఉండాలని, చదివి సాయి తత్వాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. రాజమండ్రి సాయి సేవకులతో నిర్వహించిన ప్రత్యేక హారతి కార్యక్రమం ఒకటి అందర్నీ ఆకట్టుకుంది. పిప్పాళ్ళ ప్రసాద్ వేణు గానం విశేషంగా ఆకట్టుకుంది.

## వందేళ్ల సుదీర్ఘ పోరాటం సిపిఐది

### ఏలూరు జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు



ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

వందేళ్ల సుదీరమైన పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాదేనని స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసిన చరిత్ర ఒక్క సీపీఐకి మాత్రమే దక్కిందని సిపిఐ ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు శుక్రవారం కుక్కునూరు మండల వ్యాప్తంగా ఆ పార్టీ వందేళ్ళ శతజయంతి వేడుకలను కుకునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తొలత సీతారాం నగరంలో బండి పార్టీ జెండా ఊపి బైక్ ర్యాలీ నిర్వహించారు సుమారు 40 కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీకి భారీ సంఖ్యలో సిపిఐ శ్రేణులు కదిలి వచ్చారు అనంతరం కుకునూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమం లో కార్మిక సమస్యల పరిష్కారంలో సిపిఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు నైజాం కు వ్యతిరేకంగా వెట్టి చాకిరి దోపిడీ నుంచి విముక్తి కోసం సిపిఐ దండయాత్ర చేసిందని ఆయన అన్నారు సిపిఐ నాయకత్వంలో మహత్తర రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు కాగా వందేళ్ళ పండగ ఉత్సవాలు కుకునూరు మండలం సిపిఐ శ్రేణుల్లో కొత్త జోషన్ నింపాయి పార్టీ సీనియర్ కుక్కునూరు నాయకులు అయితా శంకరయ్య విగ్రహ స్థాపానికి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ కుక్కునూరు కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య ఎం వెంకటాచారి కే బాబురావు పాపారావు పి బిక్షం ఎస్ నగేష్ సోమరాజు నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వంగవీటి మోహన్రంగా ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలి

### పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి–పోలవరం



వంగవీటి మోహన్రంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా నివాళులువంగవీటి రంగా వర్ధంతిని పురస్కరించుకుని జీలుగుమిల్లిలోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వంగవీటి రంగా సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ, చామన శేఖర్, కాపు సంఘ నాయకులు కోల రాము, కొర్ల సత్యనారాయణ, శాఖముడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న బాలికకు టిబిఆర్ ఫౌండేషన్ చేయూత.

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

చలిమంట కాగుతూ, మంటల్లో పడి గాయాలు పాలై, చికిత్స పొందుతున్న బాలికకు టీబీర్ ఫౌండేషన్ ఆర్థికంగా చేయూతనిచ్చింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోర్సవారిగూడెంలో శుక్రవారం ఉదయం చలిమంట కాగుతున్న సమయంలో అదుపుతప్పి మంటల్లో పడిన పునెం గ్రేస్మిత అనే అమ్మాయి తీవ్ర గాయాల పాలయింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలవరం మాజీ శాసనసభ్యుడు తెల్లం బాలరాజు జంగారెడ్డిగూడెం త్రినేత్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం బాధితురాలు గ్రేస్మితకు టీబీర్ ఫౌండేషన్ తరపున 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధిత బాలికకు వైసిపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుంది అని, అమ్మాయి యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలియ చేయవలసిందిగా కోరారు.

## వికలాంగునికి రమణారావు రూ.15 వేలు సాయం




ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం భీమనపల్లికి చెందిన వికలాంగుడు మందపల్లి వెంకట రామమూర్తికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు.పేద కుటుంబానికి చెందిన వికలాంగుడు వెంకట రామమూర్తి గృహ నిర్మాణం చేపట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు.విషయం తెలుసుకున్న రమణారావు వెంకట రామమూర్తికి సమకూర్చిన రూ.15 వేలు చెక్కును శుక్రవారం వెంకట రామమూర్తికి గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు,ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్,నేరేడుమిల్లి శ్రీను,పరమట రాజేష్, విప్పర్తి రమేష్,ఎస్. చిరంజీవి, ఆంజనేయులు, మణికంఠ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ పోరాటంలో వందేళ్లు పూర్తిచేసుకున్న సీపీఐ పార్టీ



ప్రజాభూమి ప్రతినిధి–ఎటపాక

సీపీఐ పార్టీ ది వందేళ్ల సుదీరె పోరాటమని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం లక్ష్మీపురం లో సీపీఐ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందరరేగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ పార్టీ ఆవిరపేంచిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. కందుకూరి సుదీర్ మాట్లాడుతూ నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని తెలిపారు.అలాగే సీపీఐ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మోబిన్, వల్లభనేని సత్యనారాయణ, వరద బ్రహ్మం, సవలం శ్రీకాంత్, కుర్సం ముత్తు , వాసం వెంకట్రావు, నాగేష్, రామకృష్ణ, రంజిత్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గురించి మాట్లాడే హక్కు వారికి లేదు



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, ఎమ్మెల్యే గురించి మాట్లాడే హక్కు వారికి లేదనీ, మండల టీడీపి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం వి ఆర్ పురం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండిచారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, మీరు గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసిన రోడ్లకు ఇంతవరకు ఒక్కటి కూడా మంజూరు కాలేదన్నారు. అవి శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి, అంతే తప్ప వాటిగురించి మాట్లాడే నాధుడు లేరన్నారు. మీరు వదిలేసిన వాటిని మంజూరి చేసి పనులు ముందుకు సాగుతున్నాయని, నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న అభివృద్ధినీ చూసి ఓర్వలేకే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారని, ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేపడితే ఇకపై సహించెందలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, బీరక ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, చంద్రశేఖర్, విష్ణు వెంకన్న, భాను, రాజు, అచ్చిరాజు, పులి సాహెబ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శి నరసింహ మూర్తి ని అభినందించిన ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన మధుర నరసింహమూర్తి ని అమలాపురం అభివృద్ధి ప్రదాత అయితాబత్తుల ఆనంద రావును కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు విశ్వాసంతో సేవ చేస్తానని ఈ సందర్భంగా నరసింహమూర్తి తెలిపారు , ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు , మార్కెటింగ్ చైర్మన్ అధికారి జయ వెంకట లక్ష్మి, పిచ్చెట్టి విజయ లక్ష్మి, నల్ల చిట్టిబాబు, ముత్తా బత్తుల రమణ ,కన్నీటి రమేష్, నామాడి తారక్, బుడితి మధుర సత్య నారాయణ ,మధుర ప్రతాప్ , కుంచె రాజేశ్ ,గెడ్డం మోహన్ పెయ్యిల కళ్యాణ్, పరమట లోవరాజు ,మధుర నాగార్జున, పెయ్యిల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు ,

ప్రజాభూమి



శనివారం 27, డిసెంబర్ 2025

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న... ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

### -వికలాంగ యువకుడికి 10,000 రూపాయలు ఆర్థిక వితరణ




ప్రజా భూమి ప్రతినిధి- జీలుగుమిల్లి

క్రిస్మస్ పండుగ సందరరేగా మన్నెం మహిధర్ బయ్యన్నగూడెం మండలం ఆర్ సి ఎం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందరరేగా చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని యేసుక్రీస్తు సందేశం తెలివియజేస్తుందని అన్నారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ ఆత్మ అని పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ క్రీస్తు ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామానికి చెందిన వికలాంగ యువకుడికి 10,000 ఆర్థిక సహాయం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి చేతుల మీదుగా అందజేశారు అలాగే గ్రామ యువతకు వాలీబాల్ కిట్లను దంపతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ జేష'. రామకృష, ఏలూరు పార్లమెంట్ టెలికాం డైరెక్టర్ షేక్. సుభాని, కూటమి నాయకులు ఊప్పటి. వెంకట్రావు, చిన్నబాబు, రాజు, పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల పండుగ.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిసెంబర్ 26వ తేదీ నాటికి భారత గడ్డపై 100 వసంతాలు పూర్తి చేసుకుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బుట్టాయిగూడెం మండల సమితి కార్యదర్శి చోడెం దుర్గ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా బుట్టాయగూడెం కొత్తపేటలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా దుర్గ మాట్లాడుతూ భారతదేశంలో పీడిత ప్రజల సమస్యలపై పోరాటాలు చేసేందుకు మొట్టమొదటిసారిగా పుట్టిన పార్టీ సిపిఐ పార్టీ అని, వంద ఏళ్లలో అనేక పోరాటాలు నిర్వహించిన ఘనమైన చరిత్ర సిపిఐ కి ఉందని అన్నారు. కులమతాల కోసం, ప్రాంతాల కోసం ఈ ఎర్రజెండా ఎప్పుడూ పోరాటాలు చేయలేదని గుర్తు చేశారు. కేవలం బడుగు, బలహీన వర్గాల కోసం, దోపిడీకి గురవుతున్న ప్రజల కోసం, కార్మిక శ్రామిక వర్గాల అభివృద్ధి, మహిళల అభ్యున్నతి, ఉద్యోగుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, నిరుద్యోగుల ఉపాధి కోసం పోరాటాలు చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి కురుసం రవీంద్ర, మహిళా సమైక్య మండల కార్యదర్శి బుద్ధుల ముత్యాలమ్మ, చోడెం రమణ, దుర్గమ్మ, తెల్లం మునేశ్వరరావు, కేతాని రాజు వల్లవరపు పిరమయ్య, కంచర్ల నాగమణి, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో దివంగత బడేటి బుజ్జి స్థానం ఎప్పటికీ పదిలమే

### -బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజల గుండెల్లో దివంగత బడేటి బుజ్జి స్థానం ఎప్పటికీ పదిలమేనని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు, దుస్తులు పంపిణీ వంటివి నిర్వహించారు. దీనిలో భాగంగా ఏలూరు పత్తెబాద లోని పట్టణ నిరాశ్రయుల వసతి గ ృహంలో తుమ్మలపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ ృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వసతి గ ృహంలో ఆశ్రయం పొందుతున్న వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ పేదల సంక్షేమం గురించి నిరంతరం కృషిచేసిన బడేటి బుజ్జి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన స్ఫూర్తితో ఎంతోమంది సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి అశోక్ కుమార్, కందుల రమేష్, బయ్యారపు కుటుంబరావు, షేక్ బాజీ, త్రిపర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో సేవలు.
- 1.50 కోట్లతో సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కోటి యాభై లక్షలతో సుందరీకరణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా పాత్రికేయులతో మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గం తో పాటు నర్సాపురం, ఆచంట, రాజోలు తదితర నియోజకవర్గాలకు చెందిన 15 లక్షల మంది వరకు వైద్య సేవలు అందించే దిశగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు మంజూ రయి, టెండర్లు, అగ్రిమెంటు జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి రావడంతో 15 నెలలో పూర్తి కావలసిన ఆసుపత్రి భవన్ నిర్మాణ పనులు ఐదేళ్లలో పూర్తి కాలేదు అన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, ప్రారంభం జరగకముందే వర్షపు నీరు లీకేజీ, పెచ్చులూడిపోవడం వంటివి జరిగాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసుపత్రి భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో నిర్మాణం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు పేద మధ్య తరగతి వర్గాలకు కార్పొరేటు నాణ్యత వైద్యం అందేలా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగానే సుందరీకరణ పనులకు డెవలప్మెంట్ అథారిటీ నుంచి కోటి 50 లక్షలు మంజూరయ్యాయి అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున అభివ ృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో అసత్య, అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దీనిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన జరిగితే తామే శంకుస్థాపన చేశామని అసత్య ప్రచారం చేస్తున్నారని శంకుస్థాపన శిలాఫలకం చూస్తే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో మరో 22 కోట్లతో వేరొక భవన నిర్మాణానికి ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అభివృద్ధి సంక్షేమం చేయాలనే తపన, ఆలోచనతో ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేస్తున్నట్లు జెట్ తెలిపారు. గత వైసిపి ఐదేళ్లలో పాలకొల్లు నియోజకవర్గ అభివ ృద్ధి నోచుకోలేదన్నారు. పట్టణంలో మరో ఐదు కోట్లతో పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు వెల్లడించారు. పాలకొల్లులో జరిగే అభివ ృద్ధిని వైసిపి విఛిన్నం చేయాలని చూస్తే రాబోయే ఎన్నికల్లో 10 శాతం ఓట్లు కూడా పడవని, డిపాజిట్లు గల్లంతవుతాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ , కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రం శెట్టి పద్మారావు, బోణం చినబాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, తుల రామలింగేశ్వరరావు, బోనం నాని, పొట్నూరి శ్రీనివాస్ , గాది వెంకన్న, చిన్నిమిల్లి గణపతి రావు, కలగట సురేష్,కొల్లి కొండ ప్రసాద్, ధనాన్ని సూర్య ప్రకాష్, శిడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, రుద్ర రాజు సత్యనారాయణ రాజు, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ,నూలి సత్యనారాయణ , ఆరిమిల్లి చిన్ని, బిర్దుకోట శేఖర్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఆలయ నిర్మాణంపై హైకోర్టు సీరియస్

## పలువురు అధికారుల సస్పెన్షన్, ఆర్డీవో, డీఎల్పీఓ లకు షోకాజ్ నోటీసు జారీ చేసిన కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి-భీమవరం

పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామంలో ప్రభుత్వ/జిల్లా పరిషత్ రహదారి భూమిపై అనధికారంగా విగ్రహ ప్రతిష', శివాలయం నిర్మాణం జరగడంపై పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చాడలవాడ నాగరాణి తీవ్రంగా స్పందించారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన పలువురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారంలో కలెక్టర్, పశ్చిమ గోదావరి ఎస్పీకి రాసిన లేఖలో తక్షణమే స్థానిక సీఐ, ఎస్ ఐ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పర్యవేక్షణలో లోపాలపై తాడేపల్లిగూడెం ఆర్డీవోకు, అలాగే డీఎల్పీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ఎందుకు విఫలమయ్యారో వివరణ కోరినట్లు కలెక్టర్ తెలిపారు. తాడేపల్లి గూడెం ఆర్డీవో సమర్పించిన నివేదికను పరిశీలించిన కలెక్టర్, పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు తగిన చర్యలు తీసుకోలేదు. ఈ భూమి జిల్లా పరిషత్‌కు చెందినదని, విగ్రహ ప్రతిష'కు లేదా ఆలయ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆర్డీవో నివేదికలో పేర్కొన్నారు. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు, జిల్లా పరిపాలన పునరావృత సూచనలు ఉన్నప్పటికీ, ఆర్.ఎస్. నం.7-13బి (0.13 సెంట్లు) ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం కొనసాగింది. దీనివల్ల హైకోర్టులో దావాలు



నమోదయ్యాయి.ఈ నేపథ్యంలో ప్రతిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి జె. నాగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వై.వి.ఆర్. వరప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి వసంసెట్టి ఉమాదేవి, పెంటపాడు తహసీల్దార్ టీ. రాజా రాజేశ్వరి విధుల్లో నిర్లక్ష్యం వహించారని పేర్కొంటూ కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల క్షేత్రస్థాయి యంత్రాంగం సమన్వయం లేకపోవడం వల్లే హైకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరిగిందని కలెక్టర్ వ్యాఖ్యానించారు. అవసరమైన బందోబస్తు, రక్షణ కల్పించడంలో విఫలమవడం జిల్లా పరిపాలనను దావాలకు గురిచేసిందని తెలిపారు. ఈ నిర్లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగులకు తగినది కాదని, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా పరిగణించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా భూముల రక్షణ, న్యాయస్థాన ఆదేశాల అమలు విషయంలో ఇకపై ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరిస్తూ, సస్పెండ్ అయిన అధికారులపై శాఖాపరమైన విచారణలు ప్రారంభించాలని స్పష్టం చేసారు.

# ప్రజాధర్బార్‌కు విశేష స్పందన

- 16 ఫిర్యాదులకు పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు
- కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారాలు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు/నూజివీడు

నూజివీడు రాష్ట్రమంత్రి కార్యాలయంలో శుక్రవారం ప్రజాధరారు నిర్వహించి అర్జీలను రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి 16 అర్జీలను స్వీకరించారు. కొన్నిటిని అక్కడికక్కడే అధికారులకు తక్షణ ఆదేశాలిచ్చి పరిష్కరించారు. ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాధర్బారులో వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా అధ్యయనం చేసి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. వార వారం నిర్వహించే ప్రజాధర్బారుకు నియోజకవర్గం నాలుగు మండలాలు నుండి ప్రజలు వస్తున్నారని, వచ్చిన అర్జీలను సంబంధిత శాఖలు అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. నిరీ?త సమయంలో అర్జీలను పరిశీలించాలని, అవసరమైతే క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. కాలయాపన, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తే, ప్రజలు సంత ృప్తిని



పొందుతారని, అర్జీలు సంఖ్య తగ్గుతుందని అధికారులు మనస్సుపెట్టి అర్జీలను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ గ్రామాలు నుండి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక
- పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం మద్దతు
- ప్రధాని నరేంద్రమోడిని, కేంద్రమంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..?
- జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు...
- ఆ ఇళ్లనీ బాత్ రుమ్ లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కువ
- వైసీపీ హయాంలో జగనన్న ఇళ్లపై మంత్రి సెటైర్లు
- 2029 నాటికి పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయింపు : మంత్రి సవిత




ప్రజాభూమిప్రతినిధి - పెనుకొండ/శ్రీసత్యసాయి

పీపీపీ మోడల్‌లో మెడికల్ కళశాలల నిర్మాణానికి ముందుకొచ్చే కాంట్రాక్టర్లను జైలుకు పంపిస్తామని వైసీపీ బెదిరింపులకు పాల్పడుతోందని, అదే బెస్ట్ మోడల్ అని సమర్థించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడిని, కేంద్రమంత్రి అమిత్ షాను కూడా అరెస్ట్ చేస్తాం అని ప్రకటించగలరా.. ? అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అక ృత్యాలు, దౌర్జన్యాలు, బెదరింపులతో రాష్ట్రాభివ ృద్ధిని అడ్డుకోవడానికి చూస్తే సహించేది లేదని జగన్ ను, వైసీపీ నేతలను మంత్రి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలను మంత్రి సవిత శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె విలేకరులతో మాట్లాడారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో అన్న ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు 2029 నాటికి రాష్ట్రంలో పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. అమరాతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు.

**ప్రధాని మోడిని అరెస్ట్ చేస్తామనగలవా..?**

సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన ఓర్వలేకపోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలు సైతం చంద్రబాబు పాలనకు జై కొడుతుండడంతో, జగన్, వైసీపీ నాయకులు రప్పా...రప్పా... అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మించి, పేదలకు వైద్య విద్య, ఉచిత కార్పొరేట్ వైద్యం త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆశిస్తుంటే జగన్ అడ్డుకుంటున్నారన్నారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మించే కాంట్రాక్టర్లను జైలు పంపిస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య కళాశాలలను పీపీపీ మోడల్‌లో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చిందని, ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడిని, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధికి అడ్డుకుంటే సహించేది లేదని జగన్ ను హెచ్చరించారు. వైసీపీ నాయకులు, జగన్ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడే వారెవరూ లేరని మంత్రి సవిత స్పష్టంచేశారు

**ఆ ఇళ్లు బాత్ రుమ్‌లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కువ**

2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో పేదల సొంతింటి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన పేదల సొంతింటి కలను నిర్వీర్యం చేశారన్నారు. సెంటు స్థలంలో బాత్ రూమ్ కు ఎక్కువ బెడ్ రూమ్ కు తక్కువ ఇళ్లను నిర్మించారన్నారు. ఆ అయిదేళ్లలో ఇళ్ల నిర్మాణాలను బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం జగన్ అర్థాంతరంగా నిలిపేసిన ఇళ్లను నిధులిచ్చి, గ ృహ ప్రవేశాలు చేయించామన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారని మంత్రి సవిత విమర్శించారు.

**అర్హులందరికీ సొంతిళ్లు**

అంతకుముందు పెనుకొండ తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు పోజిషన్ సర్టిఫికెట్లు మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన పేదలందరి సొంతింటి కల నెరవేర్చుతామన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదల ఇంటి కోసం కేటాయిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆర్డీవో ఆనందరావు, మూడు మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.